పేజీలు :12
వెల :5/-

# మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 178 ఆదివారం 12-4-2026 పేజీలు 12 వెల 5/-


## బెంగాల్‌లో డబుల్ ఇంజిన్ సర్కార్‌తోనే

# శాంతి భద్రతలు

### ప్రధాని నరేంద్ర మోదీ



**పశ్చిమ బెంగాల్, ఏప్రిల్ 11 మీడియా టుడే**

పశ్చిమ బెంగాల్‌లో భారతీయ జనతా పార్టీకి పెరుగుతున్న ప్రజా మద్దతును చూసి తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) భయాందోళనలో ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. శనివారం రాష్ట్రంలో జరిగిన ఒక బహిరంగ సభలో పాల్గొన్న మోదీ, ప్రస్తుత అధికార పార్టీ తీరుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో బీజేపీకి లభిస్తున్న ఆదరణను చూసి మమతా బెనర్జీ నేతృత్వంలోని ప్రభుత్వం భయాందోళనలకు గురవుతోందని ప్రధాని పేర్కొన్నారు. ఓటమి భయంతోనే టీఎంసీ నేతలు అరాచకాలకు పాల్పడుతున్నారని ఆయన విమర్శించారు. బీజేపీ అధికారంలోకి వస్తే మహిళలకు భద్రత కల్పిస్తామని, రాజకీయ హింసలో పాల్గొన్న వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. పూర్బ బర్ధమాన్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రధాని మాట్లాడుతూ.. 'పశ్చిమ బెంగాల్ నుంచి చొరబాటుదారులందరినీ తరిమేస్తాం. అలాంటి వారికి మద్దతునిచ్చి, వారు ఇక్కడ స్థిరపడటానికి సహాయపడిన వారిపై కూడా చర్యలు తీసుకుంటాం. అమాయక ప్రజలపై, రాజకీయ ప్రత్యర్థులపై దాడులకు పాల్పడిన వారిని చట్టం ముందు నిలబెడతాం. అవినీతి, శాంతిభద్రతలపై శ్వేతపత్రాన్ని విడుదల చేస్తాం. ప్రతి టీఎంసీ గూండా, సిండికేట్, అవినీతిపరుడైన ఎమ్మెల్యే లేదా మంత్రిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటాం. రాజకీయ హింసపై విచారణ జరిపేందుకు, విశ్రాంత సుప్రీంకోర్టు న్యాయమూర్తి నేతృత్వంలో ఒక విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేస్తాం.

ఇప్పుడు అమలు అవుతున్న పథకాలను బీజేపీ అడ్డుకోదు. మేం అధికారంలోకి వస్తే తొలి కేబినెట్ సమావేశంలోనే పశ్చిమ బెంగాల్‌లో ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య పథకాన్ని అమలు చేస్తాం' అని అన్నారు. కాగా, పశ్చిమ బెంగాల్‌లో ఏప్రిల్ 23, 29 తేదీలలో రెండు దశల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. మే 4న ఓట్ల లెక్కింపు జరుగుతుంది.

## ఆ పనుల్లో నేనెక్కడా అవినీతి చేయలేదు: సీతక్క



**ములుగు, ఏప్రిల్ 11,మీడియా టుడే**

మేడారం సమ్మక్క- సారక్క అమ్మవార్ల గద్దెల పున: నిర్మాణ పనుల్లో ఎక్కడ అవినీతి జరగలేదని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. గద్దెల పున: నిర్మాణ పనుల్లో అవినీతి జరిగిందని అంటున్నారని.. ఆధారాలు ఉంటే చూపించాలని ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు. అవసరమైతే సీబీఐ విచారణ జరపాలని సూచించారు. ఈరోజు(శనివారం) ములుగులో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ పర్యటించారు. మహేశ్ గౌడ్‌కు గట్టమ్మ దేవాలయం వద్ద మంత్రి సీతక్క, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. గట్టమ్మ దేవాలయంలో మహేశ్ కుమార్ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. గట్టమ్మ దేవాలయం నుంచి భారీ బైక్ ర్యాలీగా ములుగు పట్టణ కేంద్రానికి నాయకులు, కార్యకర్తలు బయలుదేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడాన్ని బీఆర్ఎస్ నేతలు తట్టుకోలేకపో తున్నారని విమర్శించారు. ఎన్నికల్లో తనను ఓడించేందుకు రూ.వందల కోట్లు ఖర్చుచేశారని, తనపై తప్పుడు ప్రచారం చేశారని ధ్వజమెత్తారు. ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు తనను ప్రలోభాలకు గురిచేశారని.. అయినా తాను వారికి లొంగలేదని చెప్పారు. అంగన్‌వాడీ టీచర్లకు ఇచ్చే ఫోన్లలో అవినీతి జరిగిందని... అవినీతి సీతక్క అంటున్నారని.. జాగ్రత్తగా మాట్లాడాలని హెచ్చరించారు. తానెక్కడా అవినీతి చేయలేదని స్పష్టం చేశారు. రూ.11,650లకు ఫోన్లు కొంటే.. రూ.14000వేలని ప్రచారం చేస్తున్నారని మంత్రి సీతక్క ఆగ్రహించారు.

## తెలంగాణ ఎక్సైజ్ డిపార్ట్మెంట్‌లో కలకలం

### డిప్యూటీ కమిషనర్ రాజీనామా..





**నిజామాబాద్,మీడియా టుడే**

తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ కమిషనర్, నిజామాబాద్ జిల్లా ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ మధ్య వివాదం తీవ్ర కలకలం రేపుతోంది. ఎక్సైజ్ కమిషనర్ హరి కిరణ్ తనను వ్యక్తిగతంగా టార్గెట్ చేసి దూషిస్తున్నారని డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి ఆరోపించారు. తన 30 ఏళ్ల సేవలను వదులుకుంటూ ఉద్యోగానికి రాజీనామా చేస్తున్నట్లు సామాజిక మాధ్యమం ద్వారా ప్రకటించారు. ఎక్సైజ్ కమిషనర్ మాటలతో మనస్తాపం చెంది, ఆస్పత్రి పాలైనట్లు ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్సైజ్ కమిషనర్ హరి కిరణ్ మాటలు, వేధింపులు తట్టుకోలేకే ఉద్యోగానికి రాజీనామా చేస్తున్నట్లు సోమిరెడ్డి తెలిపారు. బదిలీల్లో మానవతా దృక్పథంతో వ్యవహరించాలని కమిషనర్‌కు విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు. లోయర్ క్యాడర్ ఉద్యోగుల ముందు కమిషనర్ ఇష్టానుసారం మాట్లాడడం బాధ కలిగించిందని భావోద్వేగానికి గురయ్యారు. ఆత్మాభిమానాన్ని చంపుకొని ఉద్యోగం చెయ్యలేనంటూ ప్రభుత్వానికి డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి లేఖ రాశారు. హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్సపొందుతున్న సోమిరెడ్డి మాట్లాడుతూ.. 'గురువారం అర్ధరాత్రి నాంపల్లి ఎక్సైజ్ కార్యాలయంలో సూపరింటెండెంట్ల బదిలీల సమావేశం జరిగింది. సూపరింటెండెంట్ల ట్రాన్స్‌ఫర్ల విషయంలో ఎక్సైజ్ కమిషనర్ హరి కిరణ్ తనను వ్యక్తిగతంగా టార్గెట్ చేసి అన్యాయంగా మాట్లాడారు. ఎక్సైజ్ కమిషనర్ తీరు సరిగా లేదు. నన్ను ఒక వెధవ అని సంబోధించారు. నన్నే కాదు చాలా మంది సిబ్బందిని ఇలానే నోటికి ఎంత వస్తే అంత మాట్లాడేవారు. రెండు సంవత్సరాల నుంచి కమిషనర్ తీరు ఇలాగే ఉంది. ఒక తెలంగాణ వ్యక్తిగా ఏ తప్పు చేయకున్నా అధికారి తిడితే మాటలు పడలేం. అందుకే ఇక ఈ ఉద్యోగం చేయకూడదని డిసైడ్ అయ్యాను. 30 ఏళ్ల సర్వీస్ వదులుకుంటున్నందుకు బాధగా ఉన్నా తప్పడం లేదు' అని ఆవేదన వ్యక్తం చేశారు.

## 200కు పైగా సీట్లు

# గెలుచుకుంటాం

### డీఎంకే పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్




**చెన్నై ఏప్రిల్ 11 మీడియా టుడే**

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే సారథ్యంలోని సెక్యులర్ ప్రొగ్రసివ్ అలయెన్స్ 200కు పైగా సీట్లు గెలుచుకుంటుందని ఆ పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ (వీఖ క్ఖుశ్రీఱఅ) తెలిపారు. అన్నాడీఎంకే ఎలాంటి సిద్ధాంతాలు లేకుండా ఢిల్లీలోని బీజేపీకి మరబొమ్మలా మారిందని అన్నారు. తమ ఐదేళ్ల ద్రవిడియన్ తరహా పాలనలో లెక్కలేనన్ని సంక్షేమ పథకాలు అమలు చేశామని, కలైంజ్ఞర్ మహిళా సాధికారతా పథకం కింద నెలకు రూ.1000 ఆర్థిక సాయం, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, పాఠశాల పిల్లలకు బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్, రెండు లక్షల మంది రైతులకు ఉచిత విద్యుత్ కనెక్షన్లు ఇచ్చామని చెప్పారు. 'ప్రజలకు మా పార్టీ పట్ల అపారమైన ప్రేమ, నమ్మకం ఉన్నాయి. సెక్యులర్ ప్రొగ్రసివ్ అలయెన్స్ 200కు పైగా సీట్లలో గెలిచి ద్రవిడియన్ మోడల్ 2.0 ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది' అని స్టాలిన్ తెలిపారు. కాంగ్రెస్‌తో సీట్ల పంపకాల వ్యవహారంలో ఈసారి సంక్లిష్టంగా మారడంపై అడిగినప్పుడు, సీట్ల కేటాయింపు విషయంలో అలాంటివి మామూలేనని, అయితే చర్చలు సుహృద్భావ వాతావరణంలో ముగిసాయని చెప్పారు. కూటమిలోని నేతలు, కార్యకర్తలు సమష్టిగా అభ్యర్థుల విజయానికి కృషి చేస్తున్నారని చెప్పారు. 2019 నుంచి తమ కూటమి మరింత బలపడిందని, మరిన్ని పార్టీలు వచ్చి చేరాయని చెప్పారు. తమిళనాడులోనే కాకుండా పుదుచ్చేరిలోనూ తమ కూటమి గెలుపు సాధిస్తుందని చెప్పారు. ఏప్రిల్ 9న పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిసింది. ముఖ్యమంత్రి కుటుంబం పవర్ సెంటర్‌లా వ్యవహరిస్తోందంటూ అన్నాడీఎంకే చీఫ్ ఎడప్పాడి పళనిస్వామి ఆరోపణలను స్టాలిన్ కొట్టివేశారు. పళనిస్వామి కట్టుకథలపై తాను స్పందించాల్సిన పనిలేదని అన్నారు. రాష్ట్రంలో మహిళలపై నేరాలపై పళనిస్వామి చేస్తున్న ఆరోపణలను ప్రస్తావిస్తూ, పొల్లాచ్చి లైంగిక దాడుల ఘటన పళనిస్వామి సారథ్యంలోని అన్నాడీఎంకే అవకతవకల పాలనకు ఒక నిదర్శనమని, అప్పటి మహిళా ఐపీఎస్‌పై కూడా లైంగిక వేధింపులు జరిగాయని చెప్పారు. మహిళల భద్రతపై కానీ, శాంతిభద్రతలపై కానీ పళనిస్వామికి మాట్లాడే అర్హత ఎక్కడిదని ప్రశ్నించారు. తమిళనాడును గుట్కా గిడ్డంగిగా ఆయన మార్చారని, తాము అధికారంలోకి వచ్చాక కఠిన చర్యలు తీసుకుని గుట్కా సహా మాదకద్రవ్యాలను తుడిచిపెట్టామని, కఠిన చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఉద్యోగాలు చేసే మహిళల భద్రతకు హాస్టళ్లు ఏర్పాటు చేశామని, మహిళలపై నేరాలకు కఠిన చర్యలు అమలయ్యేలా సంబంధిత చట్టాలలో మార్పులు చేశామని స్టాలిన్ చెప్పారు. తమిళనాడులో వర్కింగ్ ఉమెన్స్ ఎక్కువనీ, వారి భద్రతకు తాము భరోసాగా ఉన్నామని తెలిపారు. మహిళల భద్రత విషయంలో దేశంలోనే తమిళనాడు నెంబర్ వన్ స్థానంలో ఉందని చెప్పారు.

## హిందువులంతా మరింత ఐక్యం కావాలి

### ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్




**నిజామాబాద్,ఏప్రిల్ 11 మీడియా టుడే**

హిందువులను సంఘటితం చేసేందుకే స్వయం సేవక్ సంఘ్‌ను కేశవ్ బలీరాం హెడ్గేవార్ స్థాపించారని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ అన్నారు. హిందువులంతా మరింత ఐక్యం కావాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపుని చ్చారు. కందకుర్తి దేశానికే ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. రెంజల్ మండలం కందకుర్తిలో ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ పర్యటించారు. ఈ సందర్భంగా కేశవ్ స్ఫూర్తి మందిరం ప్రారంభోత్స వంలో భగవత్ పాల్గొన్నారు. మందిరాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. స్ఫూర్తి కేంద్రాన్ని ప్రతి ఒక్క హిందువు సందర్శిం చాలని భగవత్ విజ్ఞప్తి చేశారు. చరిత్రను భవిష్యత్తు తరాలకు పరిచయం చేయాల్సిన అవ సరం ఉందని నొక్కి చెప్పారు. బ్రిటిష్ పాలకులను భారత్ నుంచి తరిమికొట్టాలని హెడ్గేవార్ తపన పడ్డారని, ఆ కల నెరవేరిందని మోహన్ భగవత్ తెలిపారు.

## మూడు పార్టీలు కలిసి పని చేస్తే

# తిరుగుండదు

### సీఎం చంద్రబాబు

**అమరావతి,మీడియా టుడే**



ప్రజా ప్రతినిధులు, అధికారులు పని తీరు ఏ విధంగా ఉందనే అంశంపై ఎప్పటికప్పుడు విశ్లేషించుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు. వచ్చిన సర్వే నివేదికలకు అనుగుణంగా మార్పులు చేర్పులు చేసుకోవాలని ఆదేశించారు. పక్కా సర్వేలు చేసి టికెట్లు ఏ విధంగా ఇచ్చామో.. ఇప్పుడూ అదే విధంగా సర్వేలు చేయిస్తున్నామని తెలిపారు. కాకినాడ జిల్లా ప్రజా ప్రతినిధులతో సీఎం చంద్రబాబు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఉభయ గోదావరి జిల్లాలు అద్భుతంగా ఉన్నాయని.. ప్రజలతో మమేకమైతే భవిష్యత్తులో చక్కటి విజయం దక్కించుకోవచ్చని చెప్పారు. కులాలకతీతంగా అభివృద్ధి, సంక్షేమం చేపడుతున్నామని.. దానికి అనుగుణంగానే అన్ని కులాల్లో ఆదరణ పెరగాలని చంద్రబాబు చెప్పుకొచ్చారు. ప్రభుత్వ సేవల్లో చిన్నపాటి లోపాలు కూడా ఉండకూడదని.. రెవెన్యూ సమస్యల పరిష్కారానికి నెల్లూరు మోడల్ అవలంభించాలని సూచించారు. సోషల్ మీడియాలోనూ ప్రచారం పెద్దఎత్తున చేపట్టాలన్నారు. చెడు ప్రచారం వేగంగా వెళ్తుందని.. మంచి ప్రచారం నెమ్మదిగా వెళ్తుందని దీన్ని దృష్టిలో పెట్టుకుని ఎమ్మెల్యేలు వ్యవహరించాలని హితవుపలికారు. కూటమి పార్టీలు సమన్వయంతో పని చేయాలని.. మూడు పార్టీల కేడర్ కలిసి పని చేస్తే తిరుగుండదని ప్రజాప్రతినిధులకు చెప్పారు. ఈ సమావేశానికి జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి నారాయణ, కలెక్టర్ హరేంధిర ప్రసాద్, ఎస్పీ బిందు మాధవ్ హాజరయ్యారు. అలాగే కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, రామచంద్రపురం ఎమ్మెల్యే, మంత్రి వాసంశెట్టి సుభాశ్, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చిన రాజప్ప, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, కాకినాడ ఎమ్మెల్యే కొండబాబు, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, తుని ఎమ్మెల్యే యనమల దివ్య, ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు, ఎమ్మెల్సీ హరిప్రసాద్ పాల్గొన్నారు.


## పంట కొనుగోలు చేయకుండా రైతులను ఇబ్బంది

# పెడుతోంది..

### కాంగ్రెస్ సర్కార్‌పై హరీశ్‌రావు

**సిద్దిపేట, ఏప్రిల్ 11 మీడియా టుడే**

పంట కొనుగోలు చేయకుండా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిరక్ష్యం వహిస్తోందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వ అలసత్వంతో రైతులు ఇబ్బంది పడుతున్నారని ఆగ్రహించారు. శనివారం సిద్దిపేట వ్యవసాయ మార్కెట్ యార్డ్‌ని హరీశ్‌రావు సందర్శించారు. పొద్దు తిరుగుడు, మొక్కజొన్న ధాన్యాన్ని నాలుగు రోజుల నుంచి కొనుగోలు చేయడం లేదని హరీశ్‌రావుకి రైతులు విన్నవించారు. అన్నదాతల సమస్యలు విని అధికారులతో ఫోన్‌లో మాట్లాడి వెంటనే సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. పూలే జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. రైతుల పట్ల కాంగ్రెస్ సర్కార్ చిన్నచూపు చూపుతోందని ధ్వజమెత్తారు. నారాయణఖేడ్, ఆదిలాబాద్, నిజామాబాద్ కేంద్రాల్లో మొక్కజొన్న కొనుగోలు సెంటర్‌లను ఎందుకు ప్రారంభించలేదని ప్రశ్నించారు. వెంటనే కొనుగోలు సెంటర్‌లు ప్రారంభించి మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ చేశారు. మార్కెట్ యార్డ్‌లను అధికారులు సందర్శించాలని అన్నారు. చాలా చోట్ల కొనుగోలు సెంటర్‌లు ప్రారంభించకపోవ డంతో తక్కువ ధరకు అమ్ముకుని రైతులు నష్టపోతున్నారని చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి పంట మార్పిడి చేయమని చెబుతున్నారు.. కానీ రైతులు పంట మార్పిడి చేస్తే వాటిని కొనే దిక్కు లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఇబ్బంది పెడుతోందని ఫైర్ అయ్యారు. పలు జిల్లాల్లో వడగళ్ల వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతులకు సమయానికి రైతు బంధు ఇవ్వాలని కోరారు. బీసీలను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం దగా చేసిందని దుయ్యబట్టారు. బీసీ



డిక్లరేషన్ పేరుతో రేవంత్‌రెడ్డి బీసీలను మోసం చేశారని ఆగ్రహించారు. కేసీఆర్ హయాంలో అన్ని కుల వృత్తులను ప్రోత్సహించామని చెప్పుకొచ్చారు. బీసీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేయాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

## ఇరాన్‌కు ట్రంప్ వార్నింగ్



**వాషింగ్టన్ ఏప్రిల్ 11 : మీడియా టుడే**

యూఎస్, ఇరాన్‌ల మధ్య ఇస్లామాబాద్ వేదికగా చర్చలు ఎట్టకేలకు ప్రారంభమయ్యాయి. చర్చలకు ముందే ఇరాన్ పలు షరతులు విధించిందన్న వార్తల నేపథ్యంలో దాదాపు ఐదు గంటల ఆలస్యంగా చర్చలు ప్రారంభం అయ్యాయి. ఈ నేపథ్యంలో యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక హెచ్చరికలు చేశారు. ఇరాన్‌లో నిజాయతీ ఎంత ఉందో గమనిస్తుంటానని అన్నారు. చర్చల ఫలితం ఎలా ఉంటుందో తాను చెప్పలేనని కూడా అన్నారు. ఈ సందర్భంగా ఇరాన్‌పై ట్రంప్ విమర్శలు గుప్పించారు. ఇరాన్‌ను విఫలమవుతున్న దేశంగా అభివర్ణించారు. దౌత్యం విఫలమైతే యూఎస్ తన పంథాను పూర్తిగా మార్చుకుంటుందని అన్నారు. ఇరాన్‌తో మరింత కఠినంగా వ్యవహరించే అవకాశం ఉందని పరోక్షంగా సంకేతాలిచ్చారు. 'సమీప భవిష్యత్తులోనే హోర్ముజ్ తెరుచుకుంటుంది' అని కూడా చెప్పారు. హోర్ముజ్‌కు ప్రత్యామ్నాయాలు ఉన్న విషయాన్ని కూడా ప్రస్తావించారు.

# ఉప్పల్ నల్ల చెరువును సందర్శించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**- నల్ల చెరువును తెల్ల చెరువుగా మార్చిన ఘనత ఎమ్మెల్యే గారిదే - ఎన్నికల్లో హామీ నిలబెట్టుకున్న ఎమ్మెల్యే**

**- ప్రభుత్వ సహకారంతో మరో ట్యాంక్ బండ్‌గా ఉప్పల్ చెరువు - ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతల**







ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని నల్ల చెరువును ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఈరోజు సందర్శించి, చేపట్టిన అభివృద్ధి పనులను సమీక్షించారు .చెరువు పునరుద్ధరణ,శుభ్రత, సుందరీకరణ కార్యక్రమాల పురోగతిని ప్రత్యక్షంగా పరిశీలించిన ఎమ్మెల్యే గారు, పనుల నాణ్యతపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు నల్ల చెరువును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి, ఒకప్పుడు నిర్లక్ష్యానికి గురైన చెరువును నేడు అందమైన "తెల్ల చెరువు"గా మార్చామని తెలిపారు. చెరువు పరిసరాల్లో మురుగు తొలగింపు, నీటి శుద్ధి, గట్టు బలపరచడం, వాకింగ్ ట్రాక్‌లు, లైటింగ్, పార్కింగ్ వంటి సదుపాయాలు కల్పించడంతో ప్రజలకు ఆహ్లాదకర వాతావరణం ఏర్పడిందన్నారు.ప్రభుత్వ సహకారంతో ఉప్పల్ చెరువును మరో ట్యాంక్ బండ్ తరహాలో అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఎమ్మెల్యే గారు తెలిపారు. కుటుంబాలతో కలిసి సందర్శించేందుకు అనువుగా పార్కులు, విశ్రాంతి స్థలాలు, పిల్లల ఆట స్థలాలు, ఆకర్షణీయమైన లైటింగ్ వ్యవస్థలను ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు. అదేవిధంగా చెరువుల పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం అత్యంత ముఖ్యమని, చెరువులను శుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎమ్మెల్యే గారు సూచించారు. భవిష్యత్ తరాలకు మంచిన పర్యావరణాన్ని అందించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో దీ=ా పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సమానత్వ సమాజ నిర్మాణానికి పూలే మార్గమే దారి

**టీఎన్జీవోస్ నాయకులు- యూనియన్ ఆఫీస్ లో ఘనంగా జయంతి వేడుకలు**

**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**

ఖమ్మం : మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా, టీఎన్జీవోస్ యూనియన్ కార్యాలయం, ఖమ్మం నందు వారి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పూలే ఆశయ సాధనకు కట్టుబడి పనిచేయాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా టీఎన్జీవోస్ యూనియన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ, మహాత్మ జ్యోతిరావు పూలే కుల వివక్ష, సామాజిక అసమానతలపై అణచివేతకు వ్యతిరేకంగా పోరాడిన మహనీయుడని తెలిపారు. సమాజంలో సమానత్వం, విద్యా హక్కు ప్రతి ఒక్కరికీ అందేలా చేసిన కృషి విశిష్టమని అన్నారు. ముఖ్యంగా మహిళా విద్యకు చేసిన సేవలు భారతదేశంలో సామాజిక మార్పుకు పునాది వేశాయని పేర్కొన్నారు. పూలే ఆశయాలను నేటి తరానికి చేరవేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని,యువత పూలే జీవితం నుండి స్ఫూర్తి పొందాలని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగులుగా సమాజంలో న్యాయం, సమానత్వం కోసం కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు.యూనియన్ కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్ మాట్లాడుతూ, మహాత్మ జ్యోతిరావు పూలే జీవితం ఒక ఉద్యమం అని, సిద్ధాంతాలు నేటి సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని చెప్పారు. వెనుకబడిన వర్గాల అభివృద్ధి, విద్యా ప్రోత్సాహం, సామాజిక న్యాయం సాధనలో పూలే ఆలోచనలు ఎంతో ఆచరణీయం అని వివరించారు. ప్రస్తుత కాలంలో కూడా కుల వివక్ష, అసమానతలు కొనసాగుతున్న నేపథ్యంలో, పూలే



ఆలోచనలను ఆచరణలో పెట్టడం ద్వారానే నిజమైన సామాజిక మార్పు సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ కేంద్ర సంఘం ఆర్గనైజర్ సెక్రెటరీ జెడ్.ఎస్. జైపాల్, టీఎన్జీవోస్ యూనియన్ జాయింట్ సెక్రటరీ తాళ్లూరి శ్రీకాంత్, పబ్లిసిటీ సెక్రటరీ యరామల్ల శ్రీనివాస్, నగర అధ్యక్షులు బెజ్జంకి ప్రభాకర చారి, రఘునాథపాలెం యూనిట్ అధ్యక్షులు యం.వీరన్న, రూరల్ యూనిట్ అధ్యక్షులు షేక్ సైదులు,టీఎన్జీవోస్ ఈసి మెంబర్, ఎన్.విజయ, హాస్టల్ వెల్ఫేర్ ఫోరం అధ్యక్షులు కోటపాటి రుక్మారావు, మెడికల్ ఫోరం అధ్యక్షులు సిహెచ్. సైదులు, ఇరిగేషన్ ఫోరం అధ్యక్షులు రాజ్ కుమార్, పంచాయతీ సెక్రటరీల ఫోరం అధ్యక్షులు ఫజల్, కార్యదర్శి వినోద్ , టీఎన్జీవోస్ నగర నాయకులు విజయ్, జీ.వెంకటేశ్వర్లు, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధే మా అజెండా రాజకీయాలకు తావులేదు

**మున్సిపాలిటీకి రూ.58.95 కోట్లు కేటాయించాం**

**పేదవాడి సొంతింటి కల నెరవేరుస్తాం- లబ్ధిదారులకు చెక్కుల పంపిణీలో మంత్రి పొంగులేటి**



**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**

ఖమ్మం : ఏదులాపురం మున్సిపాలిటీ :ఎన్నికల వరకే రాజకీయాలని, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కేవలం అభివృద్ధి, సంక్షేమమే పరమావధిగా పనిచేస్తున్నామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. శనివారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో పర్యటించి అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డితో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు.రూ.4.50 కోట్లతో రహదారి నిర్మాణంవరంగల్ క్రాస్ రోడ్డు ఆటోనగర్ నుంచి మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వరకు రూ.4.50 కోట్లతో నిర్మించనున్న రహదారి పనులకు మంత్రి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మున్సిపాలిటీలోని 32 వార్డుల సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం ఇప్పటి వరకు రూ.58.95 కోట్లు కేటాయించిందన్నారు. ఆటోనగర్ మీదుగా సాగే ఈ రహదారి పూర్తయితే రవాణా కష్టాలు తీరుతాయని పేర్కొన్నారు.ఇందిరమ్మ రాజ్యమే లక్ష్యం..గత ప్రభుత్వం పదేళ్ల కాలంలో పేదల ఇళ్ల నిర్మాణాన్ని నిర్లక్ష్యం చేసిందని మంత్రి విమర్శించారు. "ప్రజా పాలన మొదటి ఏడాదిలోనే ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశాం. త్వరలోనే రెండో విడత ప్రక్రియ ప్రారంభిస్తాం" అని ప్రకటించారు. రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేశామని, మహిళా సంఘాలకు ఏటా రూ.24 వేల కోట్ల మేర వడ్డీలేని రుణాలు అందిస్తున్నామని వివరించారు.లబ్ధిదారులకు బాసటఖమ్మం రూరల్ మండలం, మున్సిపాలిటీ పరిధిలోని 64 మందికి కల్యాణలక్ష్మి చెక్కులను, 227 మందికి రూ.70.42 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంత్రి అందజేశారు. ప్రభుత్వం ఎన్ని ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా.. 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, సన్నబియ్యం పంపిణీ వంటి హామీలను తు.చ. తప్పకుండా అమలు చేస్తున్నామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పోకబత్తిని అనిత, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, పాలేరు ప్రత్యేక అధికారి రమేష్, ఆర్డీఓ శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి

**నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాప్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 11**

మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను బీసీ సంక్షేమ శాఖ అధికారి , ఎం. సౌజన్య ఆధ్వర్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో నిర్వహించగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జ్యోతిరావు పూలే సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి , ఎం . సౌజన్య, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసాచారి, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ స్వప్న, సిరిసిల్ల తహసీల్దార్ మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కందికట్కూరు గ్రామంలో ఉప మండల హిందూ సమ్మేళన వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**ఇల్లంతకుంట మండల రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 11**

కందికట్కూరు రేణుక ఎల్లమ్మ గ్రామం లోని బస్టాండ్ ఆవరణలో కందికట్కూర్ ఉప మండల హిందూ సమ్మేళన నిర్వహణ సమితి ప్రధాన కార్యదర్శి కట్ట శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో హిందూ సమ్మేళన గోడపత్రిక , కరపత్రం ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ అసంఘటితంగా ఉన్న హిందూ సమాజాన్ని ఏకత్రాటిపై సంఘటిత పరచాలని ఉద్దేశంతోనే హిందూ సమ్మేళన బహిరంగ సభను నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ నెల 19 న , ఆదివారం రోజున సాయంత్రం ఐదు గంటలకు శేషాద్రి గార్డెన్ దగ్గర గల బ్రిక్స్ ఫ్యాక్టరీ ప్రక్కన స్థలం లో సమ్మేళనం జరుగుతుందని తెలియజేశారు. ఈ సమ్మేళనానికి హిందూ బంధువులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఓగులాపూర్ గ్రామ సర్పంచ్ వికృతి స్నేహ లక్ష్మారెడ్డి, గూడేపల్లి గ్రామ సర్పంచ్ గూడెల్లి స్వప్న భాస్కర్, కిష్టారావు పల్లె గ్రామ సర్పంచ్ జక్కుల మల్లవ్వ తిరుపతి, ఖండ జాగరణ సమితి సభ్యులు బత్తిని ఆంజనేయులు ఎలిగేటి వంశీ, బత్తిని ఆంజనేయులు,చల్ల సాగర్ రెడ్డి, హిందూ సమ్మేళన నిర్వహణ సమితి సభ్యులు తుమ్మనపల్లి వెంకటేశ్వర్లు రావు ,భూమల్ల అనిల్ కుమార్, గాదె చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమంలో పాల్గొన్న ఎల్లేని సుధాకర్ రావు



**మీడియాటుడే న్యూస్ చిన్నంబావి ఏప్రిల్ 11**

అణగారిన వర్గాలకు అండగా నిలిచిన మహాత్మజ్యోతి రావ్ పూలే.మహిళా విద్యకు మార్గదర్శులు పూలే.సామాజిక విప్లవానికి పునాదులు వేసిన ఉద్యమకారుడు,విద్యావేత్త,సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే గారని ఎల్లేని సుధాకర్ రావు కొనియాడారు. అసమానతలు లేని సమాజం కావాలని అందరికీ విద్యవల్లనే అభివృద్ధి సాధ్యమని నమ్మిన మహనీయుడు పూలే అనివారు పునరుద్ఘాటించారు.దేశంలోనే మహిళలకు విద్య ద్వారా కుటుంబం,దేశంలో సంస్కరణలు వస్తాయని తన సతీమణికి విద్యా నేర్పి మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా తీర్చిదిద్దిన గొప్ప మేధావి పూలే అని ఎల్లేని సుధాకర్ రావు అన్నారునేటి యువత మహాత్మజ్యోతి రావ్ పూలే ఆశయాల కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు .మహాత్మజ్యోతి రావ్ పూలే గారికి నివాళులు అర్పించిన వారిలో ఎల్లేని సుధాకర్ రావు జగ్గారి శ్రీధర్ రెడ్డి చిన్నంబావి మండల అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

## అక్కపెల్లి శివార్లలో దొరికిన ఎస్బీఐ ఏటీఎం మిషన్

**దర్యాప్తు ముమ్మరం చేసిన పోలీసులు**



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాప్ రిపోర్టర్ : మీడియా టుడే ఏప్రిల్ 11** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో శనివారం అర్ధరాత్రి జరిగిన ఏటీఎం చోరీ ఉదంతం కలకలం రేపింది. గుర్తు తెలియని దుండగులు ఎస్బీఐ (రాదీ×) ఏటీఎం మిషన్‌ను పెకలించి తీసుకెళ్లిన విషయం తెలిసిందే. అయితే, నిందితులు మిషన్‌లోని నగదుతో కూడిన లాకర్‌ను మాయం చేసి, మిగిలిన మిషన్ బాడీని అక్కపెల్లి గ్రామ శివార్లలోని బుగ్గరాజేశ్వ రస్వామి ఆలయానికి వెళ్లే రహదారి పక్కన పడేసి వెళ్లారు. స్థానికులు గమనించి సమాచారం అందించడంతో జిల్లా ఎస్పీ మహేష్ బిగితే, సీఐ వెంకటేష్ తమ సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకున్నారు. క్లూస్ టీం సహాయంతో వేలిముద్రలు, ఇతర ఆధారాలను పోలీసులు సేకరించారు. నిందితుల కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టినట్లు ఎస్పీ తెలిపారు. త్వరలోనే దొంగలను పట్టుకుంటామని పోలీసులు ధీమా వ్యక్తం చేశారు

# ఎక్సలెంట్ స్కూల్‌లో ఘనంగా గ్రాడ్యుయేషన్ వేడుకలు

## పట్టాల ప్రదానంతో విద్యార్థుల్లో ఆనందోత్సాహాలు




**మణుగూరు ,ఏప్రిల్11(మీడియా టుడే):**
ఎక్సలెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్ పైలట్ కాలనీ బ్రాంచ్ నందు వార్షిక గ్రాడ్యుయేషన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల కరెస్పాండెంట్ ఖాదర్, చైర్మన్ యూసుఫ్,డైరెక్టర్ యాకుబ్ షరీఫ్ లు హాజరై మాట్లాడుతూ,విద్యార్థులు ఉన్నత విద్యలు అభ్యసించి సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులు చదువుల పట్ల అంకితభావంతో పాటు ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం వలన ఈ విజయాన్ని సాధించారని పేర్కొన్నాం .గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యార్థుల ప్రదర్శనలు తల్లిదండ్రులు, అతిథులను ఎంతో ఆకట్టుకున్నాయి.చిన్నారుల ప్రతిభ, ఆత్మవిశ్వాసం అందరినీ మంత్రముగ్ధులను చేసింది.నర్సరీ నుండి 5వ తరగతి వరకు విద్యాభ్యాసం పూర్తి చేసిన విద్యార్థులకు చైర్మన్ చేతుల మీదుగా పట్టాలు ప్రదానం చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ కార్యక్రమంలో ప్రైమరీ ఇన్‌చార్జ్ విజయచిత్ర మేడం,పాఠశాల యాజమాన్యం, అధ్యాపకులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని విద్యార్థులను అభినందించారు.పాఠశాల నిర్వహణలో నాణ్యమైన విద్యతో పాటు సాంస్కృతిక విలువలకు ప్రాధాన్యత ఇస్తూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు పాఠశాల నిర్వాహకులు తెలిపారు.

# కొప్పునూరు ప్రాథమిక పాఠశాలలో మహాత్మ జ్యోతిరావు పూలే199వ జయంతి వేడుకలు

**మీడియా టుడే న్యూస్ చిన్నంబావి ఏప్రిల్ 11**



ఆధునిక భారతదేశ సామాజిక విప్లవకారుడు, మహిళల సాధికారతకు మరియు విద్యాభివృద్ధికి మార్గదర్శకుడు, ప్రపంచ మేధావి బాబా సాహెబ్ అంబేద్కర్ గారి గురువు జ్యోతిరావు పూలే గారి జయంతి సందర్భంగా అందరికీహృదయపూర్వకశుభాకాంక్షలు .ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాల, కొప్పునూర్ లో జయంతి వేడుకలుఘనంగా నిర్వహించబడిన విఈకార్యక్రమంలో పాఠశాలప్రధానో పాధ్యాయులు అనుకలి శివరాముడు. ఉపాధ్యాయులు మధు. మరియు వాలంటీర్ శ్రీవిద్య , జ్యోతిరావుపూలే గారిమహత్తర సేవలను స్మరించారుఅలాగే అంగన్వాడీ కార్యకర్తలు, లక్ష్మి , తల్లిదండ్రులు రాజేశ్వరి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# చిన్నంబావి ఆర్టీసీ ప్రాంగణంలో తిరగని ఫ్యాన్లు... ప్రయాణికుల తీవ్ర ఆవేదన



**మీడియా టుడే న్యూస్ ఏప్రిల్ 11**
వనపర్తి జిల్లా చిన్నంబావి మండల కేంద్రంలోని ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణంలో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్లాట్‌ఫారమ్ వద్ద ప్రయాణికులు రద్దీగా ఉన్నప్పటికీ, ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యంతో ఫ్యాన్లు పనిచేయకపోవడం వల్ల ఉక్కపోతలో ప్రయాణికులు నానా తంటాలు పడుతున్నారు.మండుతున్న ఎండలు 40 డిగ్రీలకు చేరడంతో వేడి తీవ్రంగా ఉండగా, ప్రాంగణంలో గాలి సరఫరా లేకపోవడం పరిస్థితి మరింత దారుణంగా మార్చింది. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, చిన్నపిల్లలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. వడదెబ్బకు గురయ్యే ప్రమాదం కూడా ఉన్నదని ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.కనీస సౌకర్యాలు కల్పించాల్సిన ఆర్టీసీ అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని ప్రయాణికులు మండిపడుతున్నారు. ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, వెంటనే ఫ్యాన్లను మరమ్మతు చేసి తిరిగేలా చర్యలు చేపట్టాలని, ప్రయాణికులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రత్యేకంగా ఆర్టీసీ డీఎం వెంటనే స్పందించాలని

# టీఆర్‌పిలో చేరిన బిఎస్‌పి మాజీ పట్టణ అధ్యక్షుడు అరుకాల రమేష్

**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 11**
తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరిన బీఎస్పీ మాజీ సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు మరియు కమిటీ సభ్యులు తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షులు దండు వినోద్ సమక్షంలో, బీఎస్పీ సిరిసిల్ల పట్టణ కమిటీలో పనిచేసిన మాజీ అధ్యక్షులు అరుకాల రమేష్, ఉపాధ్యక్షులు గుంటుక రమేష్, శెట్టిపల్లి నరేందర్, ప్రధాన కార్యదర్శి మెరుగు శ్రీనివాస్, ఖజానాదారు కొంపెల్లి తిరుపతి, గాలి శ్రీనివాస్, కుసుమ శ్రీనివాస్, గుల్లపల్లి గణేష్ తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరారు.తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు తీన్మార్ మల్లన్న , జిల్లా ఇన్‌చార్జ్ రజిని యాదవ్ సూచనల మేరకు, అరుకాల రమేష్ తెలంగాణ రాజ్యాధికార పార్టీ సిరిసిల్ల పట్టణ అధ్యక్షులుగా నియమిస్తూ జిల్లా అధ్యక్షులు దండు వినోద్ నిర్ణయం తీసుకున్నారు.బడుగు బలహీన వర్గాల రాజ్యాధికారం కోసం పోరాడుతున్న పార్టీ తెలంగాణ రాజ్యాధికార పార్టీ అని,



అన్ని పార్టీలలో ఉన్న బీసీ బిడ్డలు ఈ పార్టీలో చేరడం ఆనందకరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎమ్మడిశెట్టి వినోద్, మెరుగు వేణు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదాలను అరికట్టడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

## అరైవ్ - అలైవ్ 2026 కార్యక్రమాలను జయప్రదం చేయాలి - జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,ఏప్రిల్11(మీడియా టుడే):**
రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన అరైవ్ - అలైవ్ కార్యక్రమం ద్వారా వాహన దారులకు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించడంతోపాటు, ఇతర శాఖల సమన్వయంతో రోడ్డు ప్రమాదాల నివారణా చర్యలను చేపట్టడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈనెల 13వ తేదీ నుండి 18వ తేదీ వరకు ఆరు రోజులు పాటు ఇతర శాఖల సమన్వయంతో జిల్లా పోలీస్ శాఖ



ఆధ్వర్యంలో చేపట్టనున్న కార్యక్రమాలకు జిల్లా ప్రజలు ,వాహనదారులు భాగస్వాములు కావాలని కోరారు.స్వీయ తప్పిదాల వలన రోడ్డు ప్రమాదాలలో ప్రతి ఏడాది ఎంతో మంది తమ విలువైన ప్రాణాలను కోల్పోతున్నారని ,హెల్మెట్ వినియోగం,సీటు బెల్ట్ ప్రాధాన్యత,డిఫెన్సివ్ డ్రైవింగ్ నియమాలను ప్రతి ఒక్కరూ పాటిస్తే రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని అన్నారు.రోడ్డుపై విధులలో ట్రాఫిక్ పోలీసులు ఉన్నా,లేకపోయినా వాహనాలను నడిపేటప్పుడు నియమ,నిబంధనలను ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించే విధంగా సివిక్ సెన్స్ ను కలిగి ఉండాలని కోరారు.ట్రాఫిక్ నిబంధనలను పాటించి తమ ప్రాణ భద్రతతో పాటు,ఇతరుల భద్రతకు కూడా సహకరించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.డ్రంక్ అండ్ డ్రైవ్,ర్యాష్ డ్రైవింగ్,సెల్‌ఫోన్ డ్రైవింగ్,రాంగ్ రూట్,సిగ్నల్ జంపింగ్,ఓవర్ లోడ్ వలన కలిగే ప్రమాదాలపై ఇకపై స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించనున్నట్లు తెలిపారు.

**కార్యక్రమాల వివరాలు...**
డే -1నుండి 13వ తేదీ సోమవారం రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా జిల్లాలోని అన్ని గ్రామాలలో కమిటీలను ఏర్పాటు చేసి గ్రామాల్లోని ప్రజలు,యువతకు వివిధ కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పించడం.డే -2 నుండి 14 వ తేదీ మంగళవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రతి అంబేద్కర్ విగ్రహం వద్ద రోడ్డు భద్రతా నియమాలకు సంబంధించి స్థానికులతో కలిసి ప్రతిజ్ఞ ,జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో బ్లాక్ స్పాట్స్‌ను గుర్తించి ఇతర శాఖల అధికారులతో కలిసి అక్కడ మరమ్మత్తు కార్యక్రమాలను చేపట్టడం.డే -3 నుండి 15వ తేదీ బుధవారం స్కూళ్ళ,కళాశాలలోని విద్యార్థులకు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం.స్కూళ్ళు,కళాశాలల బస్సుల డ్రైవర్లకు అవగాహనా సదస్సులు.డే -4 నుండి 16వ తేదీ గురువారం జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లో పరిధిలోని ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తూ వారి లైసెన్సులు,యూనిఫామ్,ఇతరత్రా తనిఖీలు నిర్వహించడం.డే -5 నుండి 17వ తేదీ శుక్రవారం యాక్సిడెంట్ జరిగిన ప్రదేశంలో చేయవలసిన ప్రథమ చికిత్స,స్పందించాల్సిన తీరుపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ కార్యక్రమాలను ఏర్పాటు చేయడం.డే -6 నుండి18వ తేదీ శనివారం ట్రాఫిక్ రూల్స్ ను అతిక్రమించిన వాహనదారులకు జరిమానాలను విధించడం,ఆపై వారికి ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాల నిర్వహణ.జిల్లా వ్యాప్తంగా ఆరు రోజుల పాటు ఇతర శాఖల సమన్వయంతో యువత,ప్రజలు,వాహనదారులను చైతన్యపరిచే ఇట్టి కార్యక్రమాలకు పోలీస్ వారికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎస్పీ కోరారు.

# టిడిపి కార్యాలయంలో ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి

**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**



ఖమ్మం : తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు, అనంతరం హడ్ హాక్ కమిటీ సభ్యులు కేతినేని హరీష్, మీగడ రామారావు, లు సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ...మహాత్మ జ్యోతిరావు పూలే మహారాష్ట్రకు చెందిన గొప్ప భారతీయ సంఘ సంస్కర్త, విద్యావేత్త, సామాజిక విప్లవకారుడు స్త్రీ విద్య, దళిత సాధికారత, అంటరానితన నిర్మూలన కోసం తన జీవితాన్ని అంకితం చేశారని తన భార్య సావిత్రిబాయి పూలే తో కలిసి 1848లో పూణేలో బాలికల కోసం పాఠశాలను స్థాపించారని, వారే దేశానికి మొట్ట మొదటి పంతులు పంతులమ్మ గా మారి దేశానికి వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలోపెనుగొండ ఉపేందర్, చింతనిప్పు నాగేశ్వరరావు, కన్నెటి పృధ్వీ, కోటేశ్వరరావు, మల్లెంపాటి రాము, కొండబాల అశోక్, దామాల శివ, కావూరి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# లారీని ఢీకొట్టిన ప్రైవేటు ట్రావెల్స్ బస్సు

**కోదాడ , ఏప్రిల్ 11 (మీడియా టుడే)-:**



కోదాడ పట్టణ పరిధిలో శని వారం పెను ప్రమాదం తప్పింది. జాతీయ రహదారి-65 పై మేళ్లచెరువు ఫ్లైఓవర్ వద్ద విజయవాడ వైపు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు అతివేగంతో ముందున్న లారీని వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ప్రమాద తీవ్రతకు బస్సు ముందు భాగం నుజ్జునుజ్జయినా, అదృష్టవశాత్తూ ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో ప్రయాణికులంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటనలో సుమారు పది మందికి స్వల్ప గాయాలవ్వగా, స్థానికులు తక్షణమే స్పందించి వారిని చికిత్స నిమిత్తం కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. డ్రైవర్ అజాగ్రత్త, మితిమీరిన వేగమే ఈ ప్రమాదానికి కారణమని స్థానికులు చెబుతున్నారు. ఈ ప్రమాదం కారణంగా హైవే పై రాకపోకలు కొంతసేపు నిలిచిపోవడంతో వాహనదారులు ఇబ్బంది పడ్డారు.

# ధాన్యం కొనుగోలు చేయాలంటూ కోదాడ ఖమ్మం రహదారిపై ధర్నా

## ధాన్యం కొనుగోళ్ల లో ప్రభుత్వం విఫలం

**కోదాడ, ఏప్రిల్ 11 (మీడియా టుడే)-:**
కొనుగోలు కేంద్రంలో రైతులు పండించిన పంటను ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని అఖిలపక్ష పార్టీల నాయకులు, రైతు సంఘాల నాయకులు, రైతులు శనివారం తమ్మర వద్ద కోదాడ,ఖమ్మం రహదారిపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోతలు కోసి రైతులు కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చి చాలా రోజులు గడుస్తున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు ధాన్యం కొనుగోలు చేయకుండా కాలయాపన చేస్తుందని మండిపడ్డారు. ఒక పక్కన కమిషన్ ఏజెంట్లు,దళారులు, మిల్లర్లు రైతుల దగ్గర తక్కువ ధరకు అడ్డగోలుగా కొనుగోలు చేస్తున్నారని రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.రైతుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి నశించాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. రహదారిపై ధర్నా చేయడంతో ప్రయాణికులు ఎండలో తీవ్ర ఇబ్బందులు పడ్డారు ఈ కార్యక్రమంలో నాయకులు బొల్లు ప్రసాద్, కనగాల నారాయణ, దొడ్డ



వెంకటయ్య, రైతులు కమతం రాజేశ్వరరావు, వీరేపల్లి కృష్ణమూర్తి, బొమ్మ కంటి వీరబాబు, బైరాబోయిన వెంకటేశ్వర్లు, చిట్టిబాబు, కిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# సామాజిక సమానత్వానికి పూలే స్ఫూర్తి

**బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ - ఘనంగా చిల్కానగర్‌లో జయంతి వేడుకలు**

**విద్యా విప్లవ కర్తగా, బహుజన హితవాదిగా పూలే స్మరణ**

**ఉప్పల్ , ఏప్రిల్ 11,మీడియా టుడే ప్రతినిధి**
మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు చిల్కానగర్‌లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ పాల్గొని పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పూలే సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా



పోరాడిన గొప్ప సంస్కర్త అని, అణగారిన వర్గాల అభ్యున్నతికి జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత నాయకుడు అని పేర్కొన్నారు. సమానత్వం, విద్య, హక్కుల పరిరక్షణలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీ యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో బన్నాల ప్రవీణ్ ముది రాజ్, ఎద్దుల కొండల్ రెడ్డి, కొక్కొండ జగన్, ముద్దం శ్రీనివాస్ యాదవ్, బింగి శ్రీనివాస్, బాలకృష్ణ గౌడ్, బీరప్ప గడ్డ, బాలు, రాధాకృష్ణ చిన్న తదితరులు పాల్గొన్నారు.

# కుల వ్యవస్థ నిర్మూలనకు కృషి చేసిన వ్యక్తి జ్యోతిరావు పూలే

## పూలే 199వ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న డిసిసిబి మల్లి బాబు యాదవ్



**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**

ఖమ్మం : చిన్నతనం నుంచి సామాజిక అసమానతలను చూసి చెల్లించిపోయి కుల వ్యవస్థను వ్యతిరేకించి, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహా వ్యక్తి జ్యోతిరావు పూలే అని, కామేపల్లి మాజీ జెడ్పిటిసి,డిసిసిబి డైరెక్టర్, మేకల మల్లిబాబు యాదవ్ అభివర్ణించారు. మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా శనివారం నాడు కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆనాటి అగ్రకులాలు ఆదిపత్యం తో అహంకారంతో అణగారిన వర్గాలను చులకనగా చేసి, చదువుకుంటే ఎక్కడ విజ్ఞానాన్ని పెంచుకుంటారేమోనని భయం చేత కనీసం పాఠశాలకు కూడా రానీయని దుస్థితి ఏర్పడిందని, బానిసలుగా వెట్టి చాకిరీలుగా మాత్రమే ఉండాలని, అంటరాని వారిగా పరిగణించేవారని, వాటన్నింటినీ దృష్టిలో ఉంచుకొని స్త్రీ విద్య కోసం, సామాజిక సమానత్వం కోసం, హక్కుల కోసం పోరాడి న యోధుడు పూలే అనే పేర్కొన్నారు. స్త్రీలకు విద్య ఉంటే ఆ కుటుంబంలో వెలుగు వస్తుందని భావించి తన సతీమణి సావిత్రిబాయి పూలే తో ఒక పాఠశాలను ఏర్పాటు చేయడం జరిగిందని, అణగారిన వర్గాల కోసం సత్యశోధక సమాజ్ అనే సంస్థను స్థాపించి, గులాం గిరి రైతు గోడు అనే రచనల ద్వారా కులతత్వ నిర్మూలన వ్యవస్థకు కృషి చేశారన్నారు. ఈ రోజులలో వ్యవస్థ కొంత మారినప్పటికీ ఇంకా కుల వివక్ష తగ్గలేదని, పూలే స్ఫూర్తితో బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీలు ఏకం కావలసిన అవసరం ఉందని మల్లి బాబు యాదవ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ మేకల మల్లికార్జునరావు, మాజీ ఉపసర్పంచ్ ధరావత్ లాలు నాయక్, ముదిరాజ్ సంఘం మండల నాయకులు శీలం పుల్లయ్య, మైనార్టీ నాయకులు షేక్ అక్బర్,మేకల లక్ష్మీనారాయణ, బాదావత్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా జ్యోతి రావు పూలే ఆశయాలను కొనసాగిస్తాం

**-ఘనంగా జరిపిన 200వ జయంతి వేడుకల్లో -ప్రణవ్**

**-దేశంలో విద్య సమాన హక్కు అని నినదించిన వ్యక్తులు పూలే దంపతులు**

**-హాజరైన హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్**




**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 11 :** సమాజంలో విద్య సమాన హక్కు అని, కులాలకు, మతాలకు అతీతంగా విద్య అందరికీ అందివ్వాలని నినదించిన మహనీయులు పూలే దంపతులు అని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. శనివారం రోజున హుజురాబాద్ పట్టణంలో జ్యోతి రావు పూలే 200వ జయంతి కార్యక్రమాన్ని కమిటీ వారు నిర్వహించగా దానికి ముఖ్య అతిథిగా ప్రణవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ అంబేద్కర్ లాంటి వారు పూలే ఆశయాలను ఆదర్శంగా తీసుకొని వాటికి అనుగుణంగా పని చేశారని, రానున్న తరాలకు మహనీయులను స్మరించుకునేందుకు ఈ వేదికలు చాలా ఉపయోగపడుతాయని అన్నారు. హుజురాబాద్ లో పూలే విగ్రహం ఏర్పాటు చేయాలని కమిటీ వారు కోరగా సానుకూలంగా స్పందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత విద్యా వ్యవస్థ మెరుగైన స్థాయిలో ఉందని,స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యా శాఖ మంత్రిగాఉండడం,వారి ఆధ్వర్యంలో ప్రైవేట్ పాఠశాలల కంటే ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో, పూలే విద్యాలయాల్లో తీర్చిదిద్దుకుంటున్నాయని అన్నారు. ఈకార్యక్రమంలో పీసీసీ అబ్జర్వర్లు,హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని, కౌన్సిలర్లు,పూలే జయంతి కమిటీ సభ్యులు,కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జ్యోతిరావు పూలే సేవలు చిరస్మరణీయం

## శ్రీ విద్యాభ్యాస పాఠశాలలో ఘనంగా జ్యోతిబాపూలే జయంతి వేడుకలు



**మణుగూరు ,ఏప్రిల్11(మీడియా టుడే):**

సామాజిక విప్లవకారుడు జ్యోతిరావు పూలే సేవలు చిరస్మరణీయమని సామాజిక కార్యకర్త ఆంగోత్ మంగీలాల్ అన్నారు, శనివారం సాయంత్రం సంతోష్ నగర్ లోని శ్రీ విద్యాభ్యాస పాఠశాలలో జరిగిన జ్యోతిబాపూలే జయంతి వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు, కార్యక్రమంలో భాగంగా జ్యోతిబాపూలే సావిత్రిబాయి పూలే చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం మాట్లాడుతూ జ్యోతిబాపూలే దంపతులు అట్టడుగు వర్గాల విద్యకు ఆధ్యులని, సమాజంలో ఆడపిల్లలు చదువుకోవటం తప్పు అనే భావన ఉన్న ఆరోజుల్లోనే పూణేలో భారత దేశపు మొట్టమొదటి బాలికల పాఠశాలను తన భార్య సావిత్రిబాయి పూలే తో కలిసి ప్రారంభించారని కుల వివక్షతకు వ్యతిరేకంగా సత్యశోధకు సమాజం స్థాపించారని అన్నారు.బాల్య వివాహాలు సతీసహగమనం, బానిసత్వం లాంటి దురాచారాలకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి పోరాడారని అన్నారు.మహాత్మా జ్యోతిరావు పూలే కలలుగన్న అందరికీ విద్య, సమానత్వ కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని అదే వారికి సమర్పించే నిజమైన నివాళి అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు బి జగన్మోహన్ రెడ్డి, ఉపాధ్యాయులు సుహాసిని దేవి, సుజాత, కుమారి, గోపి తదితరులు పాల్గొన్నారు

# పోలీస్ శాఖలో రూ.1.40 కోట్ల జీతాల కుంభకోణం బట్టబయలు

## ఒక పోలీసు ఉద్యోగి పై కేసు నమోదు



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 11 :** పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో మరణించిన సిబ్బంది పేర్లతో జీతాలు డ్రా చేస్తూ ప్రభుత్వ ధనాన్ని కాజేస్తున్న భారీ కుంభకోణాన్ని అధికారులు వెలికితీశారు. సుమారు రూ.1,40,18,308 మేర నిధుల దుర్వినియోగం జరిగినట్లు టాస్క్ ఫోర్స్ ఏసీపీ విచారణలో తేలింది.గతంలో పే-సెక్షన్‌లో పనిచేసిన ఒక పోలీసు ఉద్యోగి మరణించిన ముగ్గురు కానిస్టేబుళ్ల ఎంప్లాయీ ఐడీలను ఉపయోగించి ఐఎఫ్ఎమ్ఐఎస్ పోర్టల్‌లో ఇతరుల పేర్లను చేర్చారు. నిందితుడు ప్రైవేట్ బ్యాంకుల్లో నకిలీ ఖాతాలు తెరిచి , తన వ్యక్తిగత మొబైల్ నంబర్లను అనుసంధానించడం ద్వారా 2022 నుండి 2026 వరకు ప్రభుత్వ జీతాల సొమ్మును అక్రమంగా పొందారు.అక్రమంగా వచ్చిన సొమ్ముతో పర్సనల్ లోన్లు పొందడమే కాకుండా, నగదును వ్యక్తిగత అవసరాలకు వాడుకున్నట్లు గుర్తించారు.ఈ ఘటనపై కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఆదేశాల మేరకు బాధ్యుడైన పోలీసు ఉద్యోగిపై కరీంనగర్ x-టౌన్ పోలీస్ స్టేషన్‌లో క్రిమినల్ కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని కరీంనగర్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ రాంచందర్ రావు తెలిపారు. ఇంకా ఎవరెవరికి ఈ ఘటనతో సంబంధాలు ఉన్నాయని అంతర్గత విచారణ జరుపుతున్నామని, పూర్తి విచారణ జరిపి బాధ్యులైన వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ తెలిపారు.

# బడిబాట

**రాయికల్-మీడియా టుడే-ఏప్రిల్ 11:**

రాయికల్ మండలం అల్లీపూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిరణ్ ఆధ్వర్యంలో శనివారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఉపాధ్యాయులు అయోధ్య, ఉప్పుమడుగు, అల్లిపూర్ గడికోట యుపిఎస్ పాఠశాలలను, మహిళా సంఘ సభ్యులను కలిసి పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలోని వసతులు, నాణ్యమైన విద్య గురించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఉచిత పాఠ్యపుస్తకాలు,




యూనిఫాంలు, పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్న భోజనం వంటివి విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా పూలే జయంతి

**అణగారిన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే**

**పూలే ఆశయాలను సాధించాలి - మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ,వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లేశ్వరి**




**కోదాడ, ఏప్రిల్ 11 (మీడియా టుడే)-:**

అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే అని కోదాడ మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ,వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లేశ్వరి అన్నారు. శనివారం కోదాడ మునిసిపల్ కార్యాలయం లో పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. పూలే మహిళా విద్యకు,సామాజిక సమానత్వానికి బాటలు వేసిన మహనీయుడన్నారు. సంఘ సంస్కర్త గా నాడు సమాజం లో ఉన్న రుగ్మతలను రూపు మాపడానికి తన జీవితాన్ని త్యాగం చేసిన త్యాగ శీలి అన్నారు. పూలే అభ్యుదయ భావాల తోనే సమాజ చైతన్యం వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమాదేవి కౌన్సిలర్ లు సిబ్బంది ఉన్నారు.

# పూలే ఆశయాలు స్ఫూర్తిదాయకం

**పన్నాల దేవేందర్ రెడ్డి**

**ఘనంగా మల్లాపూర్‌లో జయంతి వేడుకలు**

**ఎలిఫెంట్ సర్కిల్ వద్ద విగ్రహానికి నివాళులు**



**ఉప్పల్ , ఏప్రిల్ 11, మీడియా టుడే ప్రతినిధి:**

మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా మల్లాపూర్ డివిజన్‌లో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మల్లాపూర్ ఎలిఫెంట్ సర్కిల్ వద్ద ఉన్న పూలే విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే జీవితమంతా సమాజంలో ఉన్న అన్యాయాలు, అసమానతలను తొలగించేందుకు అంకితం అయ్యిందని పేర్కొన్నారు. ముఖ్యంగా మహిళల విద్య, బహుజనుల హక్కుల కోసం ఆయన చేసిన కృషి అపారమని తెలిపారు.జ్యోతిరావు పూలే జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని, ఆయన ఆదర్శాలను అనుసరించడం ద్వారా సమాజంలో మార్పు సాధ్యమని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొని పూలే సేవలను స్మరించుకున్నారు.

# మహాత్మా జ్యోతిరావు పూలే కు నివాళులు అర్పించిన దాచారం సర్పంచ్ కుడుముల రేణుక నాగరాజు



**ఇల్లంతకుంట మండల రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 11**

శనివారం రోజు మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా దాచార గ్రామ సర్పంచ్ కుడుముల రేణుక నాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు కార్యక్రమంలో ఉప సర్పంచ్ , గ్రామ పంచాయితీ పాలకవర్గం యువకులు పాల్గొన్నారు సర్పంచ్ రేణుక నాగరాజు మాట్లాడుతూ అణగారిన వర్గాల కోసం రాజీలేని పోరాటం చేసిన రారాజు మహాత్మ జ్యోతిరావు పూలే అని అన్నారు మురికివాడల్లో మహిళలకు అక్షరాభ్యాసం చెప్పడం కోసం ముందుగా తన భార్య సావిత్రిబాయి పూలేకు విద్య నేర్పించి ఆమె ద్వారా నిరుపేద మహిళలకు అక్షరాభ్యాసం చేయించిన మహానీయుడని మహాత్మా జ్యోతిరావు పూలే అని అన్నారు దంపతుల త్యాగ ఫలితమే నేడు ఈ దేశంలో మహిళలు మరియు అణగారిన వర్గాలకు విద్య అందడం జరిగింది అన్నారు నేటి యువత మహాత్మ జ్యోతిరావు పూలే ను ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో నడిచి సమాజ మార్పు కోసం కృషి చేయాలన్నారు

# డ్రగ్స్‌తో కలిగే నష్టాలపై అవగాహన కల్పించాలి

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ - ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో ఆరోగ్య వారోత్సవాలు ముగింపు**

**మెడికల్ కాలేజీలో ఫ్లాష్ మాబ్ - ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శన**



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాప్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 11**

డ్రగ్స్ తో కలిగే నష్టాలపై యువత, విద్యార్థులకు వైద్యులు, వైద్య విద్యార్థులు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ ఆద్వర్యంలో ఆరోగ్య వారోత్సవాల ముగింపు సందర్భంగా సిరిసిల్ల పరిధిలోని వైద్య కళాశాలలో డ్రగ్స్ నియంత్రణ, డ్రగ్స్ తో కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించగా ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు డ్రగ్స్ తో కలిగే నష్టాలపై వైద్య విద్యార్థులు ఫ్లాష్ మాబ్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి మార్చి 6వ తేదీన ప్రజా పాలన –ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు ఇందులో భాగంగా జూన్ 12వ తేదీ వరకు వివిధ శాఖల ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వారోత్సవాల సందర్భంగా రెసిడెన్షియల్ విద్యాలయాల్లో విద్యార్థులకు వైద్య పరీక్షలు, ఆరోగ్య అవగాహన సదస్సులు చేపట్టామని వెల్లడించారు. ఆరు రకాల ప్రత్యేక వైద్య నిపుణులతో రోగ నిర్ధారణ పరీక్షలు, సేవలు అందించామని తెలిపారు. టీబీ ముక్త్ భారత్ లో భాగంగా జిల్లాకు వచ్చిన మొబైల్ ఎక్స్ రే యంత్రం ప్రారంభించామని, నిర్దేశిత గ్రామాల్లో పరీక్షలు చేస్తున్నారని పేర్కొన్నారు. హెచ్ పీ వీ వ్యాక్సిన్ వేస్తున్నారని వివరించారు. యోగా తో ఉపయోగాలు తెలియజేసేందుకు సిరిసిల్లలో భారీ అవగాహన కార్యక్రమం నిర్వహించామని తెలిపారు వైద్యుల సలహా సూచనలకు అందరూ ఎంతో విలువ ఇస్తారని, ప్రతి డాక్టర్ తమ వద్దకు వచ్చే వారికి ఆరోగ్య సలహాలు ఇవ్వాలని, వైద్య విద్యార్థులు యువత, విద్యార్థులకు డ్రగ్స్ తో కలిగే నష్టాలు, భవిష్యత్తులో వచ్చే ఇబ్బందులపై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రస్తుత మంచి అలవాట్లు, ఆహారంపై శ్రద్ధ భవిష్యత్ కు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు

**అనంతరం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ను సన్మానించారు.**

**వైద్య కళాశాల పనులు గడువులోగా పూర్తి చేయాలి**

వైద్య కళాశాల భవన నిర్మాణ పనులు ప్రభుత్వ నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆర్ అండ్ బీ అధికారులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వైద్య కళాశాల భవనం, బాలుర, బాలిక హాస్టళ్లు, మెస్ ఇతర పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. అన్ని పనులు నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. త్వరితగతిన పనులు పూర్తి చేసి..వినియోగంలో కి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్ అండ్ బీ సీఈ రాజేశ్వరరెడ్డి, ఈఈ నరసింహాచారి మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేశ్వరి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నాగార్జున చక్రవర్తి, జీజీ హెచ్ సూపరింటెండెంట్ ప్రవీణ్ కుమార్, ఆర్ఎంఓ సంతోష్ కుమార్, సిరిసిల్ల తహసీల్దార్ మహేష్ కుమార్ తదితరులు ఉన్నారు.

# సీవరేజ్ సమస్యలకు శాశ్వత పరిష్కారం కావాలి

**అవుట్‌లెట్ లేక రోడ్లపై నీరు ప్రజలకు తీవ్ర ఇబ్బందులు**

**ట్రంక్ లైన్ ఏర్పాటు, కబ్జాల తొలగింపుపై దృష్టి: బన్నాల గీత**



**ఉప్పల్, ఏప్రిల్ 11, మీడియా టుడే:**

డివిజన్‌లోని మల్లికార్జున నగర్, చిలుక నగర్ గుట్ట, బొడ్రాయి ప్రాంతాల్లో సీవరేజ్ మరియు వర్షపు నీటికి సరైన అవుట్‌లెట్ లేకపోవడంతో రోడ్లపై నీరు నిల్వై ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మాజీ కార్పొరేటర్ బన్నాల గీత ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా వర్షకాలంలో పరిస్థితి మరింత విషమంగా మారుతోందని, వెంటనే శాశ్వత పరిష్కారం చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ సమస్యపై గత వారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తో కలిసి వాటర్ వర్క్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పంకజను కలిసి వివరించినట్లు తెలిపారు. సమస్య తీవ్రతను గుర్తించిన అధికారులు స్వయంగా స్థలాన్ని పరిశీలించి కొత్త పైప్‌లైన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినట్లు చెప్పారు.శనివారం వాటర్ వర్క్స్ జీఎం సంతోష్ ఆధ్వర్యంలో అధికారుల బృందం, బన్నాల గీత, బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ మరియు స్థానికులతో కలిసి సమస్యాత్మక ప్రాంతాలను పరిశీలించారు. డ్రైనేజ్ నీరు నిల్వై ఉన్న ప్రాంతాలను ప్రత్యక్షంగా పరిశీలించిన అధికారులు ప్రత్యామ్నాయ మార్గాల్లో ట్రంక్ లైన్ ఏర్పాటు చేసే అవకాశాలపై చర్చించారు.ట్రంక్ లైన్ పై అక్రమంగా నిర్మించిన కట్టడాలు నీటి ప్రవాహానికి అడ్డంకిగా మారుతున్నాయని, వాటిని వెంటనే తొలగించి డ్రైనేజ్ నీరు సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకోవాలని బన్నాల గీత కోరారు.

# రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం

**" అరైవ్ అలైవ్ " పై సీపీ గౌష్ ఆలం సమీక్ష**




**కరీంనగర్ జిల్లా స్టాప్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 10 :**

రాష్ట్రవ్యాప్త ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా రోడ్డు భద్రతా వారోత్సవాలు ఏప్రిల్ 13 నుండి 18 వరకు క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు.కరీంనగర్ జిల్లాలో రోడ్డు ప్రమాదాల రహిత సమాజమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అరైవ్–అలైవ్ రోడ్ సేఫ్టీ క్యాంపెయిన్ అమలుపై కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విస్తృత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు.ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్న 99 రోజుల కార్యాచరణ లో భాగంగా, ఈ నెల 13 నుండి 18వ తేదీ వరకు వారం రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు సీపీ గౌస్ అలం . వెల్లడించారు.వారం రోజుల కార్యాచరణ సమీక్షా సమావేశంలో సీపీ గౌష్ ఆలం మాట్లాడుతూ వారం రోజుల పాటు రోజుకో ప్రత్యేక కార్యక్రమం ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.మొదటిరోజు 13న సోమవారం గ్రామ స్థాయి కమిటీలు: ప్రతి గ్రామంలో రోడ్డు భద్రత కమిటీలను ఏర్పాటు చేసి, స్థానిక ప్రజలకు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించడం.14 న మంగళవారం రోజు రెండవరోజు ప్రమాణ స్వీకారం: వాహనదారులు, విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా సామూహిక ప్రమాణ స్వీకార కార్యక్రమాలు చేపట్టడం. 15న బుధవారం మూడవరోజు బ్లాక్ స్పాట్స్ గుర్తింపు: ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను బ్లాక్ స్పాట్స్ గుర్తించి, అక్కడ తక్షణమే హెచ్చరిక బోర్డులు, జీబ్రా క్రాసింగ్స్ మరియు రోడ్ మార్కింగ్స్‌ను పునరుద్ధరించడం.16 న గురువారం నాల్గవరోజు విద్యార్థులకు అవగాహన: పాఠశాలల వద్ద ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టడంతో పాటు, చిన్నతనం నుంచే ట్రాఫిక్ క్రమశిక్షణ అలవడేలా విద్యార్థులకు అవగాహన కల్పించడం. ఆటో, బస్సు, లారీ డ్రైవర్లకు ప్రత్యేకంగా తనిఖీలు నిర్వహించి, హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్ ప్రాముఖ్యతను వివరించడం.17న శుక్రవారం ఐదవరోజు గోల్డెన్ అవర్ ప్రాముఖ్యత: ప్రమాదం జరిగిన మొదటి గంట గోల్డెన్ అవర్ లో బాధితులకు అందించాల్సిన ప్రాథమిక చికిత్స, సహాయంపై ప్రజలకు వివరించడం. 18న శనివారం ఆరవరోజు నో ఫైన్ డే: వారంలో ఒక రోజు ట్రాఫిక్ ఉల్లంఘనలపై జరిమానాలు విధించకుండా, కేవలం కౌన్సెలింగ్ ద్వారా వాహనదారుల్లో మార్పు తీసుకురావడం.ప్రజల సహకారం అనివార్యం: ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.రోడ్డు భద్రత అనేది కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదు, ప్రతి పౌరుడి బాధ్యత. నిబంధనల పట్ల నిర్లక్ష్యం ప్రాణనష్టానికి దారితీస్తుంది. అరైవ్–అలైవ్ లక్ష్యం నెర వేరాలంటే డ్రైవర్లు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేయాలి అని పిలుపునిచ్చారు సురక్షిత ప్రయాణం: సుఖమయ జీవనం అనే నినాదంతో ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఆయన కోరారు.

# నిత్యావసర సరుకులు అందజేత



**రాయికల్-మీడియా టుడే-ఏప్రిల్ 11:**

రాయికల్ మండలం మూటపెల్లి గ్రామానికి చెందిన బుడిమే నారాయణ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. కుటుంబ యజమాని లేక ఇబ్బందిపడుతున్న విషయాన్ని తెలుసుకొని కంటే అరవింద్, భయ్యని అజయ్ లు శనివారం బాదిత కుటుంబ సభ్యులకు నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంగెం రమేష్, అరె శ్రీనివాస్, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఔషద నియంత్రణ పై అవగాహన కల్పించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖదికారి డాక్టర్ : రజిత




**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాప్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 11**

: శనివారం రోజు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఔషధ( మెడిసిన్) నియంత్రణ మరియు పంపిణీ కార్యక్రమంపై ఈరోజు సిరిసిల్ల పట్టణంలోని కెమిస్ట్రీ భవనం యందు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రజిత , నియంత్రణ అధికారి అడిషనల్ డైరెక్టర్ రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ మందుల షాపుల యజమానులు మరియు ఫార్మసిస్టులు డాక్టర్ రాసిన మందుల ప్రేక్షిప్షన్ లేకుండా గర్భస్రావ మందులు (మీూఖ×ూ) ఇచ్చిన ఔషధనా నియంత్రణ చట్టం ప్రకారం నిబంధనలకు విరుద్ధంగా అమ్మినచో వారిపై చట్ట ప్రకారం చర్య తీసుకుంటామని మరియు వారి లైసెన్సును సీజ్ చేస్తామని, మత్తు పదార్థాలు, నిద్ర మాత్రలు కూడా డాక్టర్ సిఫారసు లేకుండా అమ్మకూడదని ప్రైవేట్ ఆస్పత్రిలో యజమానుల మందుల షాపులకు మరియు జిల్లాలో గల మెడికల్ షాపులకు ఈ సందర్భం గా దిశా నిర్దేశం చేసినారు. మోతాదుకు మించి మందులు వాడిన, డాక్టర్ పిక్సెప్షన్ లేకుండా నొప్పి నివారణ మాత్రలు మరియు నిద్ర మాత్రలు వాడిన శరీరంలోని కాలేయము, మూత్రపిండాలు చెడిపోతాయని అలాగే మానసిక సమస్యలు వస్తాయని, చిన్న పిల్లలకు మందులను దూరంగా ఉంచవలసిందిగా ఈ సందర్భంగా తెలిపారు . ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ సంపత్ డాక్టర్ రామకృష్ణ తో పాటు మందుల షాపుల యజమానులు, ఫార్మసిస్టులు పాల్గొన్నారు.

# రేణుక చౌదరి పర్యటనను విజయవంతం చేయండి

**జిల్లా కాంగ్రెస్ నాయకులు గురిజాల గోపి**

**భద్రాచలం, మణుగూరు పర్యటనకు భారీగా హాజరు కావాలని విజ్ఞప్తి.**




**మణుగూరు ,ఏప్రిల్11(మీడియా టుడే):**

మాజీ కేంద్రమంత్రి, రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి, మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ ఈ నెల 13న భద్రాచలం, మణుగూరు ప్రాంతాల్లో పర్యటించనున్న సందర్భంగా ఆ పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు గురిజాల గోపి పిలుపునిచ్చారు.శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, ఈ పర్యటనకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ప్రజా సమస్యలపై తన గళాన్ని వినిపించేందుకు ఖమ్మం ముద్దుబిడ్డగా పేరుగాంచిన రేణుక చౌదరి పర్యటనకు ప్రత్యేక ప్రాధాన్యం ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కలిసిన ఐదు గ్రామ పంచాయితీలను తిరిగి తెలంగాణలో విలీనం చేయాలని, ఆ ప్రాంత ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ఈ పర్యటన వేదిక అవుతుందని తెలిపారు.ఎంపీ బలరాం నాయక్ కూడా ప్రజా సమస్యలపై స్పందిస్తూ పర్యటనలో పాల్గొననున్నారని పేర్కొన్నారు.ఈ పర్యటన ద్వారా ప్రజల సమస్యలను ఉన్నతస్థాయికి తీసుకెళ్లే అవకాశం ఉందని,అందరూ ఏకమై భారీగా పాల్గొని విజయవంతం చేయాలని గురిజాల గోపి విజ్ఞప్తి


# రోడ్ల మరమ్మత్తులో నిర్లక్ష్యం

**రాయికల్-మీడియా టుడే-ఏప్రిల్ 11:**

రాయికల్ మండలంలో వర్షాల వల్ల అధ్వానంగా మారిన రోడ్లను మరమ్మత్తు చేయడంలో ప్రజాప్రతినిధులు, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఏడాది క్రితం కురిసిన వర్షాలకు రాయికల్ మండలం రామాజీపేట్ –వీరపూర్ గ్రామాల మధ్య గల రోడ్డు చాలా చోట్ల చెడిపోయింది. ఎంతలా అంటే నడవడం కూడా కష్టంగా మారింది. దీంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ఇప్పటికి మరమ్మత్తు చేయకపోవడం వల్ల ప్రజల ప్రయాణానికి అంతరాయం కలుగుతోంది. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి రోడ్డు మరమ్మత్తు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు



## మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలు సదా ఆచరణీయం




**పటాన్ చెరు ప్రతినిధి మీడియా టుడే ఏప్రిల్ 11 :**
మహాత్మ జ్యోతిరావు పూలే గొప్ప సంఘ సంస్కర్తని, ఆయన యొక్క ఆలోచనలు, ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతిని పురస్కరించుకుని పటాన్ చెరు పట్టణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పూలే చిత్ర పటానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సమాజంలో అట్టడుగు వర్గాల వారిని చైతన్య పరచడంలో పాటు వెనుకబడిన వర్గాల బాలికల కోసం పాఠశాలను ఏర్పాటు చేసి విద్యను ప్రోత్సహించిన మహోన్నత వ్యక్తి పూలే అని కొనియాడారు. మహనీయుల స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు అందించాలన్న సమున్నత లక్ష్యంతో నియోజకవర్గ వ్యాప్తంగా మహనీయుల విగ్రహాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శివానందం, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు రుద్రారం శంకర్, వెంకటేష్, శ్రీరాములు, చంద్రశేఖర్, వివిధ దళిత సంఘాల, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముందస్తు అంబేద్కర్ జయంతి వేడుకలు



**రాయికల్-మీడియా టుడే-ఏప్రిల్ 11:**
రాయికల్ మండలం ఇటిక్యాల ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలలలో శనివారం ముందస్తు అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కేవలం ఒక వ్యక్తి మాత్రమే కాదని, ఒక ఉద్యమం, ఒక ఆలోచన, ఒక సామాజిక విప్లవమని పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి అమోఘమని, కుల వివక్ష, అంటరానితన నిర్మూలన కోసం జీవితాంతం పోరాడిన మహానుభావుడని కొనియాడారు. “విద్య నేర్చుకోండి, సంఘటితమవండి, పోరాడండి” అనే ఆయన సందేశం ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని తెలిపారని అన్నారు. విద్యతో పాటు విలువలు కూడా అలవరచుకోవాలని హితవు పలికారు. అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టడమే ఆయనకు నిజమైన నివాళి అని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులు అంబేద్కర్ పై పాటలు పాడిన, ఉపన్యాసాలు ఇచ్చిన వారికి బహుమతుల ప్రదానం చేసారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ కాటిపల్లి గంగారెడ్డి, సర్పంచ్ నీరటి శ్రీనివాస్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సీమలదారి సదాశివ్, ఉపసర్పంచ్ నాగిరెడ్డి సాయిరెడ్డి, విడిసి చైర్మన్ అనుపురం లింబాద్రి గౌడ్, ప్రధానోపాధ్యాయురాలు జ్యోతిరాణి, ఉపాధ్యాయులు వేల్పుల స్వామి యాదవ్, ఎద్దండి రమేష్, హన్మంతరావు, జియావుద్దీన్, ముజాహిద్, స్వర్ణలత, శ్రీలత, నీరజ, నాగలక్ష్మి, సమత, కవిత, లక్ష్మణ్, రాజం తదితరులు పాల్గొన్నారు.

## బీహెచ్ఈఎల్ లో ఘనంగా జ్యోతిబాపూలే జయంతి వేడుకలు

**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఏప్రిల్ 11**



పటాన్ చెరు నియోజకవర్గం బిహెచ్ఈఎల్ లో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బిహెచ్ ఈఎల్ లోని జ్యోతి బాబులే సావిత్రిబాయి పూలే విగ్రహాలకు బిహెచ్ ఈఎల్ ఉద్యోగులు పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ జ్యోతిబాపూలే దంపతులు అట్టడుగు వర్గాల విద్యకు ఆద్యులన్నారు. సమాజంలో ఆడపిల్లలు చదువుకోవటం తప్పు అనే భావన ఉన్న ఆరోజుల్లోనే, పూణేలో భారత దేశపు మొట్టమొదటి బాలికల పాఠశాలను తన భార్య సావిత్రిబాయి పూలే తో కలిసి ప్రారంభించారన్నారు. కుల వివక్షతకు వ్యతిరేకంగా సత్యశోధకు సమాజం స్థాపించారని అన్నారు. బాల్య వివాహాలు, సతీసహగమనం, బానిసత్వం లాంటి దురాచారాలకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి పోరాడారన్నారు. మహాత్మా జ్యోతిరావు జ్యోతిరావు పూలే కలలుగన్న అందరికీ విద్య, సమానత్వ కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. అదే వారికి సమర్పించే నిజమైన నివాళి పేర్కొన్నారు.

# జ్యోతిబాపూలే స్ఫూర్తితో ముందుకు సాగుదాం

### -కలెక్టర్ చిత్రా మిశ్రా




**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 11 :**
సమాజ సంఘసంస్కర్త, జ్ఞానమే వికాసమని చెప్పి బాలికల విద్య కోసం కృషి చేసిన మహాత్మా జ్యోతిబాపూలే స్ఫూర్తితో మనందరం ముందుకు సాగుదామని కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు. మహాత్మ జ్యోతిబాపూలే జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని శనివారం జిల్లా కేంద్రంలో శాతవాహన యూనివర్సిటీ వద్ద జ్యోతిబాపూలే విగ్రహానికి కలెక్టర్. డీసీసీ అధ్యక్షుడు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం , కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, అదనపు కలెక్టర్ రెవిన్యూ లక్ష్మీ కిరణ్, ఆర్డీవో మహేశ్వర్, నగరం మేయర్ శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు. ఏప్రిల్ నెలలో మహనీయులు జన్మించారన్నారు. సమాజానికి పూలే అసమాన సేవలు అందించారన్నారు. చదువుతోనే సమాజంలో గుర్తింపు, గౌరవం సాధ్యమని.. చదువును నిర్లక్ష్యం చేయవద్దని యువతకు సూచించారు. ఆ రోజుల్లోనే చదువు గొప్పతనం తెలుసుకొని.. బాలికలకు విద్య అందించేందుకు పాఠశాలలు, అనాథల కోసం ఆశ్రమాలు ఏర్పాటు చేసిన మహనీయుడని పేర్కొన్నారు.చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ. 200 ఏళ్ల కిందటే అన్ని సమస్యలకు చదువే పరిష్కారమని నమ్మి.. బాలికల విద్యను ప్రోత్సహించారని గుర్తు చేశారు. అంబేద్కర్ ముగ్గురు గురువుల్లో ఒకరైన పూలే కుల వివక్ష, అంటరానితనం, మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా పోరాటం చేశారని పేర్కొన్నారు. పూలే స్ఫూర్తితో రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ సమాజంలో అంతరాలు తగ్గించేందుకు కృషి చేస్తుందని వివరించారు. అందులో భాగంగా యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేస్తుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అందరం కలిసి కృషి చేద్దామని పిలుపునిచ్చారు.సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ. చదువుతోనే జ్ఞానం లభిస్తుందని..జ్ఞానంతో మన సమస్యలు మనమే పరిష్కరించుకుని శక్తి వస్తుందని పేర్కొన్నారు. తన భార్య సావిత్రిబాయి కి చదువు చెప్పి ఉపాధ్యాయురాలు చేసిన ఘనత ఆ మహనీయుడి సొంతమని గుర్తు చేశారు మేయర్ శ్రీనివాస్ మాట్లాడుతూ. అణగారిన వర్గాల అభ్యున్నతికి పూలే ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. సామాజిక అడ్డంకులను దాటుకుని బాలికలు చదువుకునేలా పాఠశాలలు ఏర్పాటు చేశారన్నారు.డిప్యూటీ మేయర్ సునీల్ రావు మాట్లాడుతూ.. ఎన్నో సవాళ్లు ఎదుర్కొన్న పూలే.. అన్నివర్గాల అభ్యున్నతికి కృషి చేశాడని వివరించారు. ఈ సందర్భంగా పలువురు పూలే జీవితం గురించి వివరించారు. అనంతరం అంబేద్కర్, పూలే ఆలోచనలపై రచించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ కుల సంఘాల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# ఐఏఎస్ పై ‘ఆదివాసి’ ప్రేమ

### - రాహుల్ కు ఆదివాసి వికాస రత్న బిరుదు

### - మన్యానికి చేసిన సేవలకు గుర్తింపు

**భద్రాచలం,ఏప్రిల్11(మీడియా టుడే):**
కొండకోనల్లో నివసించే గిరి బిడ్డలకు అయన అండదండగా ఉన్నారు. అక్షర జ్యోతులు వెలిగించారు. వారి సంస్కృతికి వారధిగా నిలిచారు. ఆచార, సంప్రదాయాలను గౌరవించారు.అందుకే గిరి బిడ్డలు వీరి సేవలను గుర్తించారు.’ఆదివాసీ వికాసరత్న’ అంటూ అభినందించారు. ఓ ఐఏఎస్ ను ప్రేమగా గౌరవించుకున్నారు. ఆయనే భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్.

**ఆదివాసి వికాసరత్న బిరుదు ప్రధానం..**
భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ కు ఆదివాసి జేఏసీ తరపున ఆదివాసీ వికాసరత్న బిరుదును ప్రధానం చేశారు.భద్రాచలంలో శుక్రవారం ఆదివాసి జేఏసీ నిర్వహించిన గిరిజన ఇలవేల్పుల చరిత్ర పుస్తకావిష్కరణ కార్యక్రమం జరగగా, మంత్రి సీతక్క పాల్గొన్నారు. మంత్రి, పలువురు ఎమ్మెల్యేల సమక్షంలో ఐటిడిఏ పిఓ రాహుల్ ఈ బిరుదును స్వీకరించారు.అడవి బిడ్డల ఆత్మ బంధువుగా,కొండ కోనల్లో నివసించే ఆదివాసీల కష్టాలను తన కష్టాలుగా భావించి క్షేత్రస్థాయిలో పిఓ రాహుల్ చేసిన కృషి అనన్యం అని ఆదివాసి జేఏసీ ఈ సందర్భంగా అభిప్రాయపడింది. గిరి ప్రాంతంలో అక్షర జ్యోతులు వెలిగించడంలో, ఆధునిక వైద్య సౌకర్యాలు చేరవేయడంలో, వ్యవసాయ ప్రగతికి పీఓ చూపిన చొరవ అభినందనీయం అని పిఓను మంత్రితోపాటు పలువురు ఎమ్మెల్యేలు ప్రత్యేకంగా అభినందించారు. ఆదివాసీ సంస్కృతి, సాంప్రదాయాలు,విశిష్ట అస్తిత్వాన్ని కాపాడటంలో పీఓ ఒక రక్షణ కవచంలా నిలిచారని ప్రశంసల జల్లు కురిపించారు.మానవీయ కోణంలో పీఓ తీసుకున్న నిర్ణయాలు గిరిజన యువత భవిష్యత్ కు బంగారు బాటలు వేశాయని అభిప్రాయపడ్డారు

**మన్యంలో పిఓ సేవలకు గుర్తింపు..**
భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిగా విధులు నిర్వహిస్తున్న బి.రాహుల్ గిరి బిడ్డల మన్ననలను పొందారు. ఆయన పరిపాలనలో గిరిజన ప్రాంతాలు



అభివృద్ధి బాటలో పడుతున్నాయి. విద్య, వైద్య, వ్యవసాయ అభివృద్ధికి పెద్దపీట వేస్తూనే... గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాల రక్షణకు పెద్దపీట వేస్తూ వస్తున్నారు. భద్రాచలంలో ఏర్పాటు చేసిన గిరిజన మ్యూజియం అందరి దృష్టి ఆకర్షిస్తోంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పెద్దలతో పాటు రాష్ట్ర గవర్నర్ కూడా ప్రత్యేకంగా కొనియాడటం జరిగింది. దీంతోపాటు ఇటీవల భద్రాచలంలో గిరిజన మార్ట్ ఏర్పాటు చేసి అటవీ ఫలాలు ప్రజలకు అందేలా చేశారు. ప్రధానంగా మహిళా స్వయం సహాయక సంఘాలకు ఉపాధి కల్పించారు. ఇదిలా ఉంటే గిరిజన ఇలవేల్పులకు సంబంధించి ప్రత్యేక పుస్తకం తీసుకొచ్చారు.ఉద్దీపకం పుస్తకం ద్వారా గిరి బిడ్డలకు ఇంగ్లీషు సులభతరం చేశారు. ఉన్నత విద్యారంగ అభివృద్ధి కోసం పిల్లలకు ఆర్థిక ప్రోత్సాహకాలు, లాప్టాపుల బహుకరణ చేశారు. తరచూ విద్యాలయాలను సందర్శిస్తూ పిల్లలకు మార్గదర్శకంగా నిలిచారు.అందుకే ఆదివాసీలు రాహుల్ ఐఏఎస్ పట్ల ప్రత్యేక ప్రేమ ప్రదర్శిస్తున్నారు.ఆదివాసి వికాసరత్న అంటూ బిరుదుని అంకితం చేశారు. ఐటీడీఏ పీవో రాహుల్ కోయ భాషలో మాట్లాడటం వారిని అమిత ఆనందానికి గురి చేస్తోంది.

# గిరిజన ప్రాంతాల్లో నాణ్యమైన వైద్య సేవలు అందించడం గర్వకారణం

### కలెక్టర్ అంకిత్.- సమన్వయంతో రాష్ట్రస్థాయి అవార్డులు

### - వైద్య సిబ్బందికి ప్రశంస పత్రాల ప్రదానం.

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,ఏప్రిల్11(మీడియా టుడే):**
ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన 99 రోజుల కార్యాచరణ కార్యక్రమాల సందర్భంగా జిల్లా వైద్య విధానం పరిషత్ ఆసుపత్రుల సిబ్బందికి ప్రశంస పత్రాల ప్రదానోత్సవాన్ని శనివారం పాల్వంచలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అంకిత్ ముఖ్య అతిథిగా హాజరై, వైద్య సిబ్బందికి ప్రశంస పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతంగా ఉన్న జిల్లాలో నాణ్యమైన వైద్య సేవలు అందించడం సవాలుతో కూడుకున్నదైనా, వైద్య సిబ్బంది అంకితభావంతో పనిచేసి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందడం అభినందనీయమని తెలిపారు. మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో కూడా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో వైద్య శాఖ కీలక పాత్ర పోషిస్తోందన్నారు.గతంలో రహదారి, కమ్యూనికేషన్ సదుపాయాల లోపం వల్ల ఎదురైన ఇబ్బందులను అధిగమిస్తూ ప్రస్తుతం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా చర్ల, గుండాల వంటి దూర ప్రాంతాల్లో కూడా అత్యాధునిక వైద్య సేవలు అందించడం సాధ్యమైందని పేర్కొన్నారు. టెలీమెడిసిన్, డిజిటల్ కనెక్టివిటీ, మొబైల్ వైద్య సేవల ద్వారా



ప్రజలకు సమయానికి చికిత్స అందుతున్నదని తెలిపారు.ఈ విజయానికి ఆశా కార్యకర్తల నుండి ఏఎన్ఎంలు, స్టాఫ్ నర్సులు, వైద్యులు, జిల్లా స్థాయి అధికారుల వరకు అందరి సమన్వయం ప్రధాన కారణమని కలెక్టర్ అన్నారు. ప్రతి ఒక్కరూ తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తించడం వల్లనే జిల్లాకు రాష్ట్రస్థాయి అవార్డులు లభించాయని చెప్పారు.జిల్లా వైద్య శాఖ ఇదే ఉత్సాహంతో ముందుకు సాగి, భవిష్యత్తులో రాష్ట్రంతో పాటు దేశ స్థాయిలో కూడా అగ్రస్థానంలో నిలవాలని కలెక్టర్ సూచించారు. ప్రతి పల్లె, ప్రతి గిరిజన ప్రాంతానికి నాణ్యమైన ఆరోగ్య సేవలు చేరేలా మరింత కృషి చేయాలని అన్నారు.వచ్చే సంవత్సరాల్లో మరిన్ని ప్రతిష్టాత్మక అవార్డులు జిల్లాకు తీసుకురావాలని వైద్య సిబ్బందిని ప్రోత్సహిస్తూ, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడం అత్యంత ముఖ్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిసిహెచ్ రవిబాబు, తహసీల్దార్ దారా ప్రసాద్, ఆసుపత్రుల సూపరింటెండెంట్లు, వైద్యులు, నర్సులు, సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అధిక లోడుతో వెళ్తున్న లారీలు,రహదారిపై ఆటంకాలు



**మందమర్రి / మీడియా టుడే ఏప్రిల్ 11 2026:**
మందమర్రి సింగరేణి ఏరియాలో ఓసీల నుండి ఉత్పత్తి అయిన బొగ్గు లారీ టిప్పర్లు లోడ్ చేసే సమయంలో అధికారుల ఒత్తిడితో లారీకి 10 టన్నులకు పైగా అధిక లోడు నింపడంతో దారి మధ్యలోనే లారీలు టిప్పర్లు పట్టాలు విరిగి ఎక్కడికక్కడే ఆగిపోతున్నాయి అంతేకాకుండా ఓవర్ లోడు కావడంతో రోడ్డు కూడా బరువును తట్టుకోలేక డామేజ్ అవుతున్నాయి. ఈ సంఘటన ఈరోజు మందమరి పట్టణంలో లారీ టిప్పర్లు ఆగడంతో సిటీ న్యూస్ వారితో మాట్లాడింది కేకే 1 ఓసి నుండి ఆర్ కె పి సి ఎస్ పి వరకు బొగ్గును తీసుకెళుతున్న లారీల్లో ఒక్క లారీలో 42 టన్నులు వేయాల్సి ఉండగా 52 టన్నులకు పైగా బొగ్గు నింపుతున్నారని డ్రైవర్లు వాపోతున్నారు మధ్యలోనే లారీలు ఆగిపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు అన్నారు. గతంలో మాదిరిగానే ప్రతి 14 టైర్ల లారీకి 42 టన్నులు మాత్రమే బొగ్గు నింపాలని లారీ డ్రైవర్లు డిమాండ్ చేస్తున్నారు

## రేషన్ బియ్యం అక్రమ రవాణాపై కఠిన చర్యలు

**450 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం స్వాధీనం**

**నిందితులపై క్రిమినల్ కేసులు నమోదు- జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్.**

**కొత్తగూడెం ఏప్రిల్ 11 (మీడియా టుడే**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ పిడిఎస్ కింద పంపిణీ అయ్యే రేషన్ బియ్యాన్ని అక్రమ ంగాతరలిస్తున్న వారిపై జిల్లా యంత్రా ంగం ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించ బోదనిజిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన సమన్వయ దాడుల్లో మొత్తం 450 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. శనివారంతెల్లవారు జామునసుమారు 1.45 గంటల సమయంలో సివిల్ సప్లై అధికారులు, పోలీస్ విభాగం కలిసి నిర్వహించిన ప్రత్యేక తనిఖీలలో భాగంగా ఇల్లెందు మండలం రేపల్లెవాడలోని కోట మైసమ్మ గుడి సమీపంలో అక్రమంగా వాహనాలకు ఎక్కిస్తున్న 200 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని పట్టుకుని స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఒక లారీ, ఒక బొలెరో వాహనాలను కూడా అదుపులోకి తీసుకుని స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు అదేవిధంగా టేకులపల్లి మండలంలో మరో ఘటనలో సుమారు 250 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని అక్రమంగా ఇతర రాష్ట్రానికి తరలించే ప్రయత్నంలో ఉన్న లారీని అడ్డుకుని స్వాధీనం చేసుకున్నారు. ఈ బియ్యం ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి మళ్లించేందుకు యత్నిం చినట్లు ప్రాథమిక విచారణలో బయటపడినట్లు తెలిపారు. ఈ రెండు ఘటనలపై సవివర విచారణ కొనసాగుతోందని, సంబంధిత నిందితులపై తెలంగాణ స్టేట్ పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ కంట్రోల్ ఆర్డర్ నిబంధనలు మరియు భారతీయ న్యాయ సంహిత బి ఎన్ఎస్ కింద కఠినమైన క్రిమినల్ కేసులు నమోదు చేయబడతాయని అదనపు కలెక్టర్ తెలిపారు ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న రేషన్ బియ్యాన్ని దారి మళ్లించడం అత్యంత తీవ్రమైన నేరమని, ఇందులో పాల్గొనే వారిపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. జిల్లాలో ఇలాంటి అక్రమ కార్యకలాపాలను పూర్తిగా నిర్మూలించేందుకు నిరంతర తనిఖీలు, దాడులు కొనసాగుతాయని తెలిపారు. ఈ దాడుల్లో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్, సివిల్ సప్లై అధికారులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ప్రజలు కూడా బాధ్యతాయుతంగా వ్యవహరించి రేషన్ బియ్యం అక్రమ రవాణా, నిల్వలపైసమాచారంఅందించేందుకుముందుకు రావాలని, సమాచార దారుల వివరాలు గోప్యంగా ఉంచబడ తాయని జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ విజ్ఞప్తి చేశారు.

## హిందూ సమ్మేళనం ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా:**
**కీసర సర్కిల్ ఏప్రిల్ 11**



ఈ నెల 25న చీర్యాల రామాలయం ప్రాంగణంలో "హిందూ సమ్మేళనం" కార్యక్రమం నిర్వహించ నున్నారు. ఈ సందర్భంగా శనివారం ఉదయం చీర్యాల రామాల యం సన్నిధిలో హిందూ సమ్మేళనం ఛైర్మెన్ చిందం నగేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ సినీ నటులు సి వి యల్ నరసింహ రావు పాల్గొని ఆహ్వానం పత్రిక ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక ప్రతి ఒక్క హిందువు " హిందూ సమ్మేళనంలో" పాల్గొని జయప్రదం చేయుటకు కీసర మండలంలోని ప్రతి హిందువు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రామాలయం కమిటి ఛైర్మెన్ శివలింగాల శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచులు కోల అశోక్ యాదవ్, రామిడి వెంకట్ రెడ్డి, పులగుర్ల శ్రీనివాస్, తుంగ ధర్మేందర్, కోల కృష్ణ యాదవ్, బర్లపాటి జయరాం, ఏలూరి భాస్కర్, రామిడి మల్లారెడ్డి, ఏలూరి సత్యనారాయణ, బోడ శ్రీనివాస్, ఏలూరి రాజు, బోడ లింగయ్య, వల్లాల ప్రణీత్, మొగుళ్ళ శ్రీకాంత్ రెడ్డి, కంచుగంట సహదేవ్, డొంకణి రమేష్ గౌడ్, సింగిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఏలూరి రమేష్ ముదిరాజ్, భార్గవ్, ఒగ్గ శ్రీనివాస్, కోల సాయి కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# గణితశాస్త్రంలో అఫ్జర్ అహ్మద్‌కు పీహెచ్‌డీ



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఏప్రిల్ 11 :**
హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, గణిత, గణాంక శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి అఫ్జర్ అహ్మద్ డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'రెండు గిడ్డంగుల వ్యవస్థలో క్షీణించే వస్తువుల నిల్వల ఆప్టిమైజేషన్ అంశాలపై ఒక అధ్యయనం' చేసి, ఆయన సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ గణాంక శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కృష్ణ కుమ్మరి శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ డాక్టరల్ పరిశోధన, పర్యావరణ సుస్థిరతను పరిగణనలోకి తీసుకుంటూ, త్వరగా పాడైపోయే వస్తువుల నిల్వల నిర్వహణను ఆప్టిమైజ్ చేయడానికి ఒక అధునాతన నమూనాను అందిస్తుందని తెలిపారు. ఈ అధ్యయనం, నిల్వ, రవాణా సామర్థ్యాన్ని పెంచడానికి రూపొందించిన రెండు గిడ్డంగుల వ్యవస్థపై దృష్టి పెడుతుందన్నారు. హరిత సాంకేతికతలను అవలంబించడం ద్వారా కార్బన్ ఉద్గారాలను తగ్గించడంపై ఇది గట్టిగా ప్రయత్నించినట్టు పేర్కొన్నారు. ధరపై ఆధారపడిన డిమాండ్, పాక్షిక బ్యాక్ లాగింగ్, కాలంతో పాటు మారే నిల్వ ఖర్చులు వంటి కీలకమైన ఆచరణాత్మక అంశాలను పొందుపరుస్తూ, ఈ పరిశోధన ఆధునిక సరఫరా గొలుసు నిర్వహణ కోసం ఒక సమగ్రమైన, వాస్తవికమైన ఫ్రేమ్ వర్కును అందిస్తుందని వివరించారు. సుస్థిరత-ఆధారిత వ్యూహాలను కార్యాచరణ సామర్థ్యంతో అనుసంధానించడం ద్వారా, లాభదాయకతను పర్యావరణ బాధ్యతతో సమతుల్యం చేయాలనుకునే వ్యాపారాలకు ఈ నమూనా విలువైన అంతర్దృష్టులను అందిస్తుందన్నారు. డాక్టర్ అఫ్జర్ అహ్మద్ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, గణిత, గణాంక శాస్త్ర విభాగాధిపతి డాక్టర జాదవ్ గణేష్, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలు

**వలిగొండ ఏప్రిల్ 12 మీడియా టుడే**
మండల కేంద్రంలో శనివారం బిసి,సామాజిక ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మహాత్మా పూలే 199వ జయంతి కార్యక్రమాన్ని బీసీ సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అణగారిన వర్గాల్లో పుట్టిన మహాత్మ జ్యోతిబాపూలే తన చిన్నతనంలో కుల వివక్షతను ఎదుర్కొని వాటిని రూపుమాపేందుకు తన జీవితాంతం కృషి చేశారని అన్నారు. ముఖ్యంగా స్త్రీల విద్య కోసం వారిపై జరుగుతున్న లింగ వివక్షత పై, బాల్య వివాహాలపై పోరాడుతూ తన భార్య అయిన సావిత్రిబాయి పూలే ను మొదటి మహిళా టీచర్ గా మార్చి 1848 సంవత్సరంలో మొదటి పాఠశాలను ఏర్పాటుచేసి స్త్రీల విద్య కోసం కృషి చేసిన మహనీయుడని అన్నారు. ఈ కార్యక్రమంలో సిర్పంగి స్వామి,పాశం సత్తిరెడ్డి,సలిగంజి వీరస్వామి,శీలం స్వామి, బత్తిని సహదేవ్,కంకల కిష్టయ్య,మస్కు నరసింహ,చిలుగురి సత్తిరెడ్డి,కొండపర్తి బాలా



మారగొని శ్రీనివాస్, చారి,ఎలగందుల అంజయ్య,కాసుల వెంకన్న,కూర శ్రీనివాస్, సుధాకర్,లింగం, రమేష్,రాపోలు పవన్ కుమార్,మహేష్,బొడిగె లింగస్వామి,మధు,దుబ్బదానయ్య,కొండూరుసత్తయ్య,మల్లేశం,మల్లంవెంకటేశ ం యాదగిరి, బిక్షపతి,సత్యనారాయణ,నరేష్,తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల సేవలు మరువలేనివి

**మార్కెట్ కమిటీ చైర్మన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్**



**నడిగూడెం, ఏప్రిల్ 11 (మీడియా టుడే ):-**
శనివారం మండల కేంద్రంలో చేయూత ఫౌండేషన్ ఒ మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి మహాత్మ జ్యోతిబాపూలే గారి 199వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోదాడ మార్కెట్ కమిటీ చైర్మన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ పాల్గొన్నారు ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ మహనీయుల సేవలు మరువలేనివని మహాత్మ జ్యోతిబాపూలేఅంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసాడు అని అదేవిదంగా 1873 సెప్టెంబరు 24న, ఫులే తన అనుచరులతో కలిసి, దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్ ను ఏర్పాటు చేశాడని , అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిన వారు ఈ సంఘంలో అన్ని మతాలు, కులాల ప్రజలు కూడా చేరవచ్చు అని వారు కొనియాడారు. మహనీయుల సేవలు మరువలేనివని ప్రతి ఒక్కరు వారి త్యాగాలను గుర్తించుకొని వారి అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపకులు మేకల వీరబాబు మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా కన్వీనర్ పందిటి నవీన్ కుమార్ నడిగూడెం గ్రామ ఉపసర్పంచ్ ఏలుగురి నాగరాజు మాజీ వైస్ ఎంపీపీ గుండు శ్రీనివాస్ మాజీ సర్పంచ్ చిల్లంచర్ల సత్యనారాయణ ఎంఈఎఫ్ జాతీయ నాయకులు కత్తి వెంకటేశ్వర్లు బోనగిరి ఉపేందర్ కన్నెబోయిన వెంకటేశ్వర్లు మాతంగి ఏసుబాబు కాసాని శివకృష్ణ పాతకోట్ల శ్రీను దున్న ప్రదీప్, దున్న రాజు, రాజుల గురు స్వామి మేకల వీరేష్ పల్లపు శ్రీను కుంభజడ శ్రీను తదితరులు పాల్గొన్నారు

# పినపాక పల్లెల్లో "బెల్ట్" పంజా

**అక్రమ మద్యం మాఫియా దందా బీభత్సం - గ్రామీణ జీవనానికి ముప్పు**

**అధికారులు దృష్టి సారించి చర్యలు తీలుసుకోవాలని ప్రజల విజ్ఞప్తి**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు, ఏప్రిల్11(మీడియా టుడే):**






భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాకనియోజకవర్గంలో అక్రమ మద్యం వ్యాపారం రోజు రోజుకూ విస్తరిస్తూ గ్రామీణ జీవనాన్ని తీవ్రంగా దెబ్బతీస్తోంది. పల్లెల్లో బెల్ట్ షాపులు విచ్చల విడిగా విస్తరించడంతో ప్రజలు ఆర్థికంగా,ఆరోగ్య పరంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ మద్యం సిండికేట్ పల్లెలను గుల్ల చేస్తోందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి .పినపాక మండల ంలోని అనేక గ్రామాల్లో ఎటువంటి అనుమతులు లేకుండా చిన్నచిన్న దుకాణాల రూపంలో బెల్ట్ షాపులు నడుస్తున్నాయని ,గ్రామీణ యువత మద్యం బానిసలుగా మారుతున్నారని, ముఖ్యంగా కూలీ వర్గ కుటుంబాల్లో కలహాలు, ఆర్థిక ఇబ్బందులు పెరుగుతున్నాయని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ అక్రమ మద్యం దందా గ్రామాల వారీగా ఏజెంట్లను నియమించి విస్తృతంగా మద్యం సరఫరా జరుగుతోందని స్థానికులు చెబుతున్నారు. మద్యం విక్రయాలకే పరిమితం కాకుండా సిండికేట్ అక్రమ వసూళ్లకు కూడా పాల్పడుతోందని,ప్రతి క్వార్టర్ బాటిల్‌పై రూ. 20, ఫుల్ బాటిల్‌పై రూ. 80 వరకు అదనంగా వసూలు చేస్తున్నారని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. దీంతో ఇప్పటికే ఇబ్బందులు పడుతున్న పేద ప్రజలపై మరింత ఆర్థిక భారం పడుతోంది.

**చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్.**

గ్రామీణ ప్రాంతాలలో బెల్టు రూపంలో మద్యం ఏరులై అధికారుల చర్యలు తీసుకోకపోవడంపై ప్రజలు మండిపడుతున్నారు .బహిరం గంగానే బెల్ట్ షాపులు నడుస్తున్నా చర్యలు తీసుకోకపోవడం ,పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ స్పందన లేకపోవడంతో,అక్రమ మద్యం కారణంగా కుటుంబాల్లో గొడవలు పెరిగి గృహహింస, అప్పుల సమస్యలు, ఆరోగ్య సమస్యలు అధికమవుతున్నాయని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో శాంతి భద్రతల పరిస్థితి కూడా క్షీణిస్తున్నదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత ఎక్సైజ్, పోలీస్, రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి అక్రమ మద్యం సిండికేట్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని,బెల్ట్ షాపులను తక్షణమే మూసివేసి కఠిన చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ప్రజలు హెచ్చరిస్తున్నారు.

## యువత సన్మార్గంలో నడవడానికి కృషి చేస్తున్న మరికల్ గ్రామ సర్పంచ్  సర్పంచ్ భర్త

**గ్రామీణ యువత చైతన్యవంతులైతేనే,**

**ఆదర్శ గ్రామాలుగా పల్లెలు రూపుదిద్దుకుంటాయి**

**గ్రామీణ యువత శారీరక,మానసిక వికాసం కోసం**

**క్రీడా మైదానాలు ఏర్పాటు చేయడం అవసరం.**



**బాపట్ల కృష్ణమోహన్,మీడియా టుడే,ఏప్రిల్ 11:** వికారాబాద్ జిల్లా పరిగి అసెంబ్లీ నియోజకవర్గం, చౌడాపూర్ మండలం, మరికల్ గ్రామ జిల్లా పరిషత్ హైస్కూల్ లో గతంలో యువత అడిగిన వెంబడే సత్యకుమార్ తన సొంత డబ్బులు దాదాపు 80,000 (ఎనభై  వేలు)రూపాయలతో వాలీబాల్ గ్రౌండ్ చుట్టూ ఫెన్సింగ్ వేయించడం జరిగింది.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఇందిరా సత్యకుమార్ మాట్లాడుతూ గ్రామ యువత మరియు క్రీడాకారులు చెడు వ్యసనాలకు బానిస అవ్వకుండా క్రీడలు,చదువు,సాంకేతికత, మరియు సామాజిక సేవలో నిమగ్నమై సన్మార్గంలో నడవాలి అని క్రీడలలో పాల్గొనడం ద్వారా శారీరక, మానసిక ఉల్లాసాన్ని పెంచుతుంది అని,ఇది కెరీర్ కు కూడా సహాయపడుతుందిఅని,యువత ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకో వాలి అని,ఉన్నత లక్ష్యాలను ఏర్పరుచుకుని, గ్రామ అభివృద్ధికి, దేశ ప్రగతికి దోహదపడాలి అని అన్నారు.గ్రామంలో యువత నైట్ టైమ్ వాలీబాల్ ఆడుకోవడం కోసం గ్రామ పంచాయతీ నిధుల నుంచి 10,400 రూపాయలు కేటాయించి 8 ఫ్లెడ్ లైట్స్ ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు.జిల్లా స్థాయిలో మరికల్ గ్రామం నుంచి మంచి క్రీడాకారులు ఉన్నందున రానున్న రోజులలో గ్రామ యువతను క్రీడాకారులుగా ప్రోత్సహించడం కోసం క్రీడల విషయంలో గ్రామంలోని యువతకు అండగా ఉంటానని గ్రామ సర్పంచ్ ఇందిరా సత్యకుమార్ గారు హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ యువత మరియు క్రీడాకారులు గ్రామ సర్పంచ్ గారికి కృతజ్ఞతలు తెలపడం జరిగింది.

## ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి నివాళులు అర్పించిన దాసరి శ్రీను

**ఖమ్మం  ఏప్రిల్ 11 (మీడియా టుడే)**



ఖమ్మం నగరం: మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఖమ్మం  ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ దగ్గర మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దాసరి శ్రీను మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం దాసరి శ్రీను మాట్లాడుతూ కుల వ్యవస్థకు కుల అసమానతులకు వ్యతిరేకంగా ఉద్యమించిన మహాత్మ జ్యోతిరావు పూలే సతీసహగమనం మూఢనమ్మకాల నిర్మూలనకు ఎంతో కృషిచేసి అనాధ పిల్లలకు మహిళలకు తన సతీమణి సావిత్రిబాయి పూలే సహకారంతో విద్య నేర్పించి సామాజిక చైతన్యానికి కృషి చేశారని అన్నారు ఈ సందర్భంగా జరిగిన పూలే జయంతి ఉత్సవాలలో పాల్గొన్నారు

## కోదాడ బస్సు ప్రమాద ఘటనపై ఆరా తీసిన మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి

**కోదాడ, ఏప్రిల్ 11 (మీడియా టుడే)-:**



శనివారం సూర్యాపేట జిల్లా కోదాడ వద్ద లారీ, బస్సు ఢీకొన్న ప్రమాద ఘటనపై రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఆరా తీశారు.స్థానిక అధికారులతో మంత్రి ఫోన్లో మాట్లాడారు.. హైదరాబాద్ నుండి ఏలూరు కు వెళ్తున్న ప్రైవేట్ బస్సు ప్రమాద ఘటనకు గల కారణాలు మంత్రికి అధికారులు వివరించారు. 46మంది ప్రయాణిస్తున్న బస్సులో ఎవరికి ప్రాణాపాయం ఏమి లేదని,16మందికి స్వల్ప గాయాల య్యాయని, వెంటనే ప్రభుత్వ హాస్పిటల్ తీసుకెళ్లినట్లు మంత్రికి అధికారులు వివరించారు. అదృష్టవశాత్తు ఎవరికి ప్రాణాపాయం లేదని,గాయాలు అయిన వారికి మెరుగైన వైద్య చికిత్స అందించాలని జిల్లా అధికారులకు చెప్పారు. విధుల్లో నిర్లక్ష్యం వహించి,ప్రమాదానికి కారుకులైన వారిపై చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారికారులను ఆదేశించారు.

## సమానత్వ సమాజ  నిర్మాణానికి పూలే మార్గమే దారి

**మహాత్మ జ్యోతిరావు పూలే 199 జయంతి వేడుకలు**

**-గ్రామ సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్**



**జనగామ జిల్లా కొడకండ్ల మీడియా టుడే ఏప్రిల్11:** సమాజంలో సమానత్వం అక్షరా స్యత చైతన్యాన్నీ నింపేందుకు ప్రతి ఒక్కరం పూలే జీవితం ను స్ఫూర్తి గా తీసుకొని ముందుకు సాగాలని సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ అన్నారు. శనివారం పూలే199 జయంతి నీ పురస్కరించుకొని మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఆయన చిత్ర పటానికి పూల మాల లు వేసి నివాళి అర్పించారు.  ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యారంగ అభివృద్ధి కోసం పూలే చేసిన సేవలు గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మహమ్మద్  షన్ను, జీపీ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఈ ఏరియాలో విద్యుత్ అంతరాయం

**కోదాడ, ఏప్రిల్ 11 (మీడియా టుడే)-:**

కోదాడ అవుట్ డోర్ సబ్ స్టేషన్ నుంచి  11 కెవి కోదాడ టౌన్ 3  ఫీడర్, ఇండోర్ సబ్ స్టేషన్ నుంచి  11కేవీ శ్రీమన్నారాయణ కాలనీ  ఫీడర్ మరియు బాలాజీ నగర్ లోని  11కెవి బాలాజీ నగర్  ఫీడర్ అత్యవసరంగా లైనుకు తగులుతున్న చెట్లను తొలగించడం మరియు లైన్ మరమ్మతులు  కాబట్టి ఉదయం 8 గంటలకు నుంచి 10 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉండును కాబట్టి విద్యుత్ అంతరాయం  లక్ష్మీపురం కాలనీ శ్రీమన్నారాయణ కాలనీ రెడ్ చిల్లి బ్యాక్ సైడ్ మరియు నయా నగర్ ఏరియా వాళ్లకు విద్యుత్ అంతరాయం  ఉన్నది కాబట్టి విద్యుత్ వినియోగదారులు సహకరించాలి ఏఈ నరసింహా నాయక్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు.

# పూలే త్యాగాలు నేటి తరానికి అవసరం

## (మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా)



**నేలకొండపల్లిమీడియా టుడే**

ఈయేడాది పొడుగునాఆ మహాత్ముడి ద్విశత జయంతి సంబరాలు దేశవ్యాప్తంగా జరగనున్నాయి.భారతదేశపు సాంస్కృతిక పునరుజ్జీవన పతాకగా పేరుగాంచినఆ మహనీయుడు జన్మించి నేటికి రెండు వందల యేళ్లు కావస్తున్నా.నేటికీ ఆయన జీవితం గురించి, ఆయన చేపట్టిన ఉద్యమాల గురించీ దేశ ప్రజలలో ప్రచారం తక్కువగానే ఉన్నది. వాస్తవానికి గత 40, 50 యేళ్ల నుండే పూలే గురించి దేశవ్యాప్తంగా చెప్పుకోదగ్గ ప్రచారం మొదలైందని చెప్పాలి. అంతకు మునుపు ఆయన ఉనికిని కాలరాసే ప్రయత్నాలు సాగినవి.మూఢాచారాలనీ, మనువాద భావజాలాన్నీ తమ స్వార్థ ప్రయోజనాల కోసం వాడుకున్న ఆధిపత్య శక్తులు.. తమకు వ్యతిరేకంగా ప్రజల్లో ప్రచారం చేసిన వారి నోరునొక్కడమో.. వారి చరిత్రను కనుమరుగు చేసే కుట్రలు పన్నడమో చేశాయి. తెలుగు నాట.. మూఢాచారాలను, బ్రాహ్మణ భావజాలాన్నీ తన కవితలతో ప్రశ్నించిన వేమన చరిత్రను.. రెండు వందల యేళ్ల పాటు మట్టిలో కప్పివేస్తే.. చార్లెస్ ఫిలిప్ బ్రౌన్ అనే విదేశీ దొర పుణ్యాన.. ఆ సామాజిక విప్లవ మూర్తి చరిత్ర, ఆయన కవితా సంపద మళ్ళీ మనకు దక్కింది. పూలే విషయంలోనూ అదే తరహా అన్యాయం జరిగింది. మహాత్మా పూలే లోకమాన్య బాల గంగాధర తిలకులిద్దరూ సమకాలీకులే. ఇద్దరూ మహారాష్ట్రలోని పూణే నగర వాసులే. పూలేనేమో.. మనుషులందరూ సమానులేనని వాదించిన ప్రగతిశీల వాది కాగా.. 'లోకమాన్యుడు' మాత్రం అసమానతల చాతుర్వర్ణ వ్యవస్థ బరాబర్ కొనసాగాల్సిందేనని పట్టుబట్టిన నికార్సైన ఛాందసవాది. అమ్మాయిల వివాహ వయస్సు కనీసం 12 యేళ్ళు ఉండాలంటూ 1891లో నాటి బ్రిటిష్ ప్రభుత్వం చట్టం చేస్తే.. దాన్ని వ్యతిరేకించి, బాల్యవివాహాలు మా హిందువుల హక్కు అంటూ నినదించాడు తిలక్. మహిళలు ఇంటికే పరిమితం కావాలంటూ వాదించేవాడు అంటరానితనం మా శాస్త్రాల్లోనే ఉంది కాబట్టి తప్పు కాదు, అంటూ పూలే తీసుకొస్తున్న సంస్కరణలను నాడు అడుగడుగునా వ్యతిరేకించాడు. "స్వరాజ్యం నా జన్మహక్కు" అని గొప్పగా నినదించిన ఆ పెద్దమనిషి.. ఆ స్వరాజ్యంపై హక్కు, సమాజంలోని కొన్ని వర్గాల వారిదేనని సైతం వాదించడం చారిత్రక విషాదం. అలాంటి బాలగంగాధర్ తిలక్.. మనందరి హైస్కూల్ పాఠ్యపుస్తకాలలో కొలువు తీరాడు. సమ సమాజం కోసం ఉద్యమించిన పూలే ప్రస్తావన.. నేటికీ పాఠ్యాంశాలలో చోటు దక్కించుకోలేదు!భారతీయ సమాజాన్ని మానవతా విలువల పునాదులపై నిర్మించడానికి గతంలో ఎందరో మహనీయులు కృషి చేశారు. నేడు కొందరు అమాయకంగా భారతదేశంలో సనాతన ధర్మమంటే బ్రాహ్మణ ధర్మమే అని అనుకుంటారు. నిజానికి.. కణాదుడు, అజితకేశ కంబళుడు, చార్వాకులు, లోకాయతులు, జైనులు, బుద్ధుడూ.ప్రవచించిన సమతాధర్మమే ఈ దేశపు గడ్డపై సనాతన ధర్మం! పాశ్చాత్య నాగరికతలో గ్రీకు దేశానికి చెందిన ప్లేటోని హేతువాద పితామహుడిగా పేర్కొంటారు. ఆ ప్లేటో బ్రతికిన కాలానికి 200 సంవత్సరాలకు ముందే.. క్రీస్తుపూర్వం ఆరవ శతాబ్దిలో.. మన గడ్డపై అజిత కేశ కంబళుడు హేతువాదాన్ని, సమతావాదాన్ని ప్రచారం చేసి.పురోహిత వర్గం ప్రచారం చేస్తున్న మూఢాచారాలను బహిరంగంగా సవాల్ చేశాడు. ఆధునిక యుగంలో ఆ సమతావాద సంస్కృతికి మళ్లీ జీవం పోసి.. ఇంగ్లీషు విద్య వెలుగులో కుల విష వృక్షాన్ని సమూలచ్ఛేదం చేయడానికి మహోన్నత ఉద్యమం నడిపి మహాత్ముడై నిలిచినవాడు  జ్యోతిబా పూలే.ఆధిపత్యవర్గాలు తమ దోపిడీ విధానాలకు సామాన్య ప్రజల సమ్మతిని రాబట్టడం కోసమే కృత్రిమంగా చాతుర్వర్ణ వ్యవస్థను సృష్టించారు. అందులో.దోపిడీ చేసే వారికి పై స్థానాలను అంటగట్టి, సంపద సృష్టికర్తలైన శ్రామిక వర్గాలకు శూద్రులు, అతిశూద్రులు అనే పేర్లను తగిలించారు. ఆధిపత్య వర్గాలదురాగతాలను నిరోధించడానికి, శ్రామిక వర్గ ప్రజలలోచైతన్యంతీ సుకురావడానికి.పూలే 1873 సెప్టెంబరు 24న 'సత్య శోధక్ సమాజ్' సంస్థను స్థాపించాడు. నిమ్న వర్గాల ప్రజలను కుల దోపిడీ నుంచి విముక్తి చేయడంతోపాటు రైతులు, కూలీలను హక్కులకోసం సంఘటితపరిచేందుకుఈ సంస్థ ద్వారా పూలే విశేషంగా కృషి చేశాడు. విద్యాజ్ఞానాలను అందుకోవడం ద్వారానే శూద్ర, అతిశూద్రులు తమ హక్కులను నిలబెట్టుకోగలరని గుర్తించి వారిలో విద్యావ్యాప్తి కోసం ప్రత్యేక పాఠశాలలను ఏర్పరచాడు.దళిత వర్గాల స్త్రీలకు సైతం విద్య అందాలనే ఉద్దేశంతో వారి కోసం ప్రత్యేక పాఠశాలల నేర్పరిచాడు. దళిత స్త్రీలకు చదువు చెప్పడానికి అగ్రవర్ణాల స్త్రీలు ముందుకు రాని పరిస్థితుల్లో తన భార్య సావిత్రీబాయికి తాను చదువు నేర్పి, ఉపాధ్యాయినిగా తీర్చిదిద్ది ఆమె చేత దళిత స్త్రీలకు చదువు చెప్పించాడు.సత్యశోధక సమాజ్ సభ్యుడైన నారాయణ మేఘాజీ లొఖాండే బొంబాయిలోని మిల్లు కార్మికుల పోరాటాలకు నాయకత్వం వహించారు. భారత కార్మికులకు ఆదివారం సెలవు దినం మరియు మధ్యాహ్న భోజన విరామం రావడం గనక లొఖాండే కృషి ఎంతో ఉన్నది.విగ్రహారాధనను, కుల వ్యవస్థను, వేదాల పవిత్రతను ప్రశ్నించాలని పూలే ప్రజలకు ఉద్బోధించేవాడు. మూఢాచారాలను ఖండిస్తూ ప్రజల్లో హేతువాద ధోరణులను పెంపొందింప జేయడానికి సత్య శోధక్ సమాజ్ సభ్యులు పాటుపడ్డారు. భగవంతునికి, భక్తునికి మధ్య అనుసంధాన కర్తగా పురోహితవర్గం ఉండాల్సిన అవసరమే లేదని పూలే వాదించేవాడు. పురాణాలు, వేదాలు దైవదత్తమైనవి కావని, మనుషులు రాసినవేనని, నేటి కాలానికి అనుగుణంగా వాటిల్లో మార్పులు కూడా చేసుకోవచ్చని వాదించేవాడు.కొందరు స్వార్థపరుల వికృత ఆలోచనల్లోంచే కుల వ్యవస్థ ఆవిర్భవించింది తప్ప భగవంతుడు సృష్టించింది కానేకాదని ఆయన తన సభల్లో వివరించేవాడు.పక్షుల్లో, జంతువుల్లోలేని కుల భేదాలు మానవుల్లో ఎందుకున్నాయని అగ్రవర్ణాల పండితులను ఆయన నిలదీసేవాడు.1873 సంవత్సరంలో.పూలేకు, హేరామ్ శాస్త్రి అనే పురోహిత వర్గ ప్రతినిధికీ మధ్యన జరిగిన సంవాదం.. నేటి కాలపు ప్రజలు తప్పక తెలుసుకోవాలి. ఓ ఉదయం పూట పూలే ఇంటికి చేరుకున్న హేరాంశాస్త్రి.పూలే రచించిన గులాంగిరి పుస్తక ప్రతిని పూలే ముందున్న టేబుల్ మీదికి గిరవాటు చేసి గట్టిగా గద్దిస్తాడు.ఏమయ్యా పూలే. నీ గులాంగిరి పుస్తకంలో మా బ్రాహ్మణుల గురించి చెడు రాతలు ఎందుకు రాసావు? మీ శూద్రులు మా బ్రాహ్మణుల కాళ్లు మొక్కాల్సిందేనని పవిత్ర గ్రంథాలలోనే రాసి ఉన్నది కదా..? భగవంతుడి రాతలు అవి. మేము తప్పుడు రాతలు రాసావంటావెందుకు.దానికి పూలే నింపాదిగా సమాధానమిస్తాడు.ఎందుకు అబద్ధాలు ఆడుతున్నావ్ హేరాంశాస్త్రి.అవి భగవంతుడు రాసిన రాతలు కాదు. స్వార్థపరులైన మీ బ్రాహ్మణులు.. మీకోసం మీరే రాసుకున్నవి. ప్రపంచంలోని ఏ మత గ్రంథాన్ని ఏ దేవుడూ రాయలేదు. అవన్నీ మానవుల రాతలే! మీ అన్యాయాలను ఇక ఆపండి! నేను బ్రాహ్మణిజానికే వ్యతిరేకం. బ్రాహ్మణులు నా సోదరులే. నా సోదరులు చేసినతప్పులకు నేను సిగ్గు పడుతున్నాను. సమానత్వం కోసంసాగుతున్న ఉద్యమంలో మీరూ కలసిరండి!" నేటికీ విలువ తగ్గని పూలే సిద్ధాంతానికి.ఆయన పలికిన ఈ మాటలు అద్దం పడతాయి.పూలే ఇంటి పక్కన నివాసముండే ఒక వ్యక్తి ఒకరోజు పూలేని అడిగాడు."నువ్వు బాగానే ఉద్యమాలు చేస్తున్నావు, సరే. ఈ దేశ నాయకులంతా.. బ్రిటిష్ దాస్యానికి వ్యతిరేకంగా ఉద్యమాలు చేస్తున్నారు. నువ్వెందుకు ఆ పోరాటంలో పాల్గొనడం లేదు?" అని ప్రశ్నించాడు. ఆ మిత్రుడి మాటలకు స్పందించిన పూలే సమాధానమిచ్చాడు: "బ్రిటిష్ వాడు మన మీద రుద్దిన గులాంగిరికి వందేళ్ల చరిత్ర మాత్రమే ఉన్నది. నేను ఏ గులాంగిరీకి వ్యతిరేకంగా పోరాడుతున్నానో.. ఆ గులాంగిరీ ఈ దేశ ప్రజలను మూడువేల యేళ్లుగా బాధిస్తున్నది. నా దృష్టిలో ఈ పోరాటం ముఖ్యమైనది" అని తేల్చేస్తాడు. ఆంగ్లేయుల గులాంగిరి నుండి మనం స్వేచ్ఛను పొంది డెబ్బైతొమ్మిదేళ్లు గడిచాయి. కుల వ్యవస్థ దాస్యపు సంకెళ్ల నుంచి మాత్రం ఈ జాతికి ఇంకా పూర్తి విముక్తి లభించలేదు. సరికొత్త రూపాల్లో మరింత వికృతంగా ఈ నాలుగు పడగల విషసర్పం ఇంకా బుసలు కొడుతూనే ఉన్నది. మనువాద శక్తులు నేడు మరింత బలాన్ని సంతరించుకుని రాజ్యాంగాన్నే సవాల్ చేస్తున్నారు. మెజార్టీ వర్గ ప్రజలకు సమన్యాయాన్ని అందించే సెక్యులర్ రాజ్యాంగాన్ని రద్దు చేసి.గులాంగిరికి ప్రతిరూపమైన మనువాదాన్ని ప్రతిష్టించే మత రాజ్యాన్ని తీసుకొస్తామని చెబుతున్నారు. ఈ దేశపు బిడ్డలందరికీ సమన్యాయాన్ని అందించే పూలే ఎజెండా నేడు దేశానికి అత్యంత అవసరం.అమానవీయ మను సంస్కృతిని సమూలంగా నిర్మూలిస్తేనే ఈ దేశానికిపట్టిన పీడ విరగడై మనదేశం ప్రపంచ దేశాల సరసనసగర్వంగా, సమున్నతంగా తలెత్తుకుని నిలబడగలదు.భరత మాతకు నిజమైన స్వాతంత్ర్యం ఆ రీతిలోనే సాధ్యం. నేటి కాలానికి జ్యోతిబా పూలే జీవన సందేశం, ఆయన బోధనల ఆవశ్యకత గతంలో కంటే మరింత ఎక్కువగా ఉన్నది!

## అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు

**మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయ సాధన కోసం నేటి యువత కృషి చేయాలి**

**మునగాల, ఏప్రిల్ 11 (మీడియా టుడే)-:**

మునగాల మండల పరిధిలోని కలకోవ గ్రామంలోశనివారం  సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే 199 జయంతి వేడుకలు అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో కోదాడ నియోజకవర్గ కార్యదర్శి గద్దల మోహన్ కుమార్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది,ఈ వేడుకలసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగానివాళులర్పించారు, ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామసర్పంచ్ మండవ వెంకటాద్రి, ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధానకార్యదర్శి పాతకోట్ల నాగరాజు, మాజీ సర్పంచ్ చిర్ర శ్రీనివాస్, పూలమాలవేసి నివాళులర్పించారు,ఈసందర్భంగా సర్పంచ్ మండవ వెంకటాద్రి మాట్లాడుతూ,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం వారి చైతన్యం కోసం కృషి చేశారని కొనియాడారు ఆనాటి కాలంలో బడుగు బలహీన వర్గాల వారికి వారి సతీమణి సావిత్రిబాయి పూలే మొదటి మహిళా టీచర్ గా విద్యాబుద్ధులు నేర్పారని అన్నారు,వారి ఆశయసాధన కోసం



పనిచేస్తామని అన్నారు, ఈకార్యక్రమంలో రెండో వార్డ్ మెంబర్ పాతకోట్ల రమణ, కాలనీ పెద్ద మాదిగ కుడుముల వీరయ్య, మునగలేటి  లింగయ్య, కుంభజడ శ్రీను, చిర్రా వెంకటేశ్వర్లు,బచ్చలకూరి సత్యం, గద్దలగిరి,తదితరుల పాల్గొన్నారు

## నేలకొండపల్లి సి హెచ్‌సిలో  సిజేరియన్ ఆపరేషన్ సక్సెస్ తల్లి బిడ్డల క్షేమం

**నేలకొండపల్లి ఏప్రిల్11 మీడియా టుడే**

నేలకొండపల్లి సామాజిక ఆరోగ్య కేంద్రంలో శనివారం వైద్యులు నిర్వహించిన అత్యవసర శస్త్ర చికిత్స (సిజేరియన్) సక్సెస్ అయింది. దానవాయిగూడెంకు చెందిన చందన ఇటీవల కాన్పు నిమిత్తం నేలకొండపల్లిలోని ఎస్సీ బీసీ కాలనీలో తమ పుట్టింటికి వచ్చింది. శనివారం నొప్పులు ఎక్కువ కావడంతో స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు పరీక్షించిన వైద్యులు



చందనకు ఉమ్మనీరు తగ్గి కాన్పు సంక్లిష్టం కావడంతో డాక్టర్ మంగళ వైద్య బృందం అప్రమత్తమై సిజేరియన్ చేశారు. ఈ ఆపరేషన్ లో తల్లి బిడ్డలు క్షేమంగా ఉండడంతో బాధిత కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. తమ కూతురి కాన్పు నిమిత్తం చేసిన ఆపరేషన్ విజయవంతంగా నిర్వహించినందుకు వైద్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సామాజిక ఆరోగ్య కేంద్రంలో సిజేరియన్ సేవలు ఇకనుండి నిరంతరం అందుబాటులో ఉంటాయని వైద్యులు తెలిపారు. ఈ ఆపరేషన్లో వైద్యాధికారి డాక్టర్ రాజేష్, సీనియర్ నర్సింగ్ ఆఫీసర్ జి కవిత, నర్సింగ్ ఆఫీసర్ ప్రశాంతి, సిబ్బంది

## అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**జనగామ జిల్లా మీడియా టుడే ఏప్రిల్11:**
పాలకుర్తి మండలకేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన అంగన్వాడి టీచర్లకు స్మార్ట్‌ఫోన్‌ల పంపిణీ కార్యక్రమంలో పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి పాల్గొని అంగన్వాడి టీచర్లకు స్మార్ట్‌ఫోన్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ అంగన్వాడి వ్యవస్థ చిన్నారుల ఆరోగ్యం, పోషణ, విద్యలో కీలక పాత్ర పోషిస్తుందని,అంగన్వాడి టీచర్లు గ్రామీణ స్థాయిలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసే ప్రధాన వంతెనలని,వారికి సాంకేతిక సదుపాయాలు కల్పించడం ద్వారా సేవలను మరింత సమర్థవంతంగా అందించగలరని,స్మార్ట్‌ఫోన్‌ల ద్వారా గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారుల వివరాలను సమయానుకూలంగా నమోదు చేయడం, పోషణ, ఆరోగ్య సంబంధిత సేవలను పర్యవేక్షించడం సులభమవుతుందని,ఈ కార్యక్రమం ద్వారా అంగన్వాడి సేవలు మరింత పారదర్శకంగా, వేగవంతంగా అమలు అవుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,అధికారులు, అంగన్వాడి సిబ్బంది,కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేలకొండపల్లిలో నెల నెల నిర్వహించే ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి



**నేలకొండపల్లి ఏప్రిల్11 మీడియా టుడే**
నూతక్కి గంగాధరరావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నెల నెలా వైద్య శిబిరంలో భాగంగా నేడు స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయం రావెళ్ల సత్యనారాయణ భవనంలో 40వ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఎన్జీఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు తెలిపారు శనివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు ఈ వైద్య శిబిరంలో డాక్టర్ సీ భారవి ఎంబిబిఎస్ ఎండి డిఎం (జీర్ణకోశ వ్యాధి నిపుణులు), డాక్టర్ పయ్యావుల కిషోర్ కుమార్ ఎంబిబిఎస్, ఎండి, డిఏ (ప్రముఖ వైద్య నిపుణులు), డాక్టర్ జయశ్రీ అడపా ఎంబిబిఎస్, ఎమ్మెస్, ఆప్తమాలజీ, (కంటి వైద్య నిపుణులు), డాక్టర్ పి సుబ్బారావు ప్రముఖ వైద్యులు రోగులకు వైద్య సేవలు అందిస్తారన్నారు.బీపీ,షుగర్, జీర్ణకోశ సంబంధిత వ్యాధుల సమస్యలతో పాటు ఇతర అనారోగ్య సమస్యలకు కూడ వైద్య సేవలను ఉచితంగా అందిస్తారన్నారు.బీపీ,షుగర్, గ్యాస్టిక్ వ్యాధులకు సంబంధించి నెలకు సరిపడా మందులను కేవలం100రూపాయలకే అందిస్తామన్నారు. షుగర్ టెస్ట్ ముందుగా చేయించుకొని వస్తే వెంటనే మందులు తీసుకోవచ్చున్నారు. వైద్యసేవలు అవసరం ఉన్నవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.విలేకరుల సమావేశంలో ఫౌండేషన్ కార్యదర్శి రామిరెడ్డి,కోశాధికారి గుడవర్తి నాగేశ్వరరావు,రచ్చ నరసింహారావు, కట్టెకోల వెంకటేశ్వర్లు, పగిడికత్తుల నాగేశ్వరరావు, బెల్లం లక్ష్మి పాల్గొన్నారు.

## ఎస్‌టిపిని జనవాసాలకు దూరంగా తరలించాలి

**పటాన్‌ఎస్ టి పి ని జనవాసాలకు దూరంగా తరలించాలి**



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే ఏప్రిల్ 11**
అమీన్ పూర్ పట్టణంలో జనవాసాల్లో నిర్మించ తలపెట్టిన ఎస్టిపిని జనవాసాలకు దూరంగా తరలించాలని అమీన్ పూర్ పీపుల్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు తిరుమలరెడ్డి పేర్కొన్నారు. శనివారం అమీన్ పూర్ పట్టణంలోని ఆయా కాలనీల వాసులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్టీ పి నీ జనవాసాలకు దూరంగా తరలించాలని ఏకగ్రీవ నిర్ణయం తీసుకున్నారు. అందుకోసం ప్రజలందరూ ఐక్యంగా ఉద్యమించాలని తిరుమల్ రెడ్డి పిలుపునిచ్చారు. అనంతపూర్ పీపుల్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి నాయకులు నరేష్ నర్సింలు తదితరులున్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే 199 వ జయంతి ఉత్సవాలు

**చారకొండ బాబు (ఎన్,హెచ్,ఆర్,సి) ఎన్జీవో - మహాత్మా జ్యోతిరావు పూలే జీవిత విశ్లేషణ**



**మీడియా టుడే చిన్నంబావి మండలం ఏప్రిల్ 11**
సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు, సంఘసేవకుడైన జ్యోతీరావ్ గోవిందరావ్ ఫులే మహారాష్ట్ర లోని సతారా జిల్లాలోని మాలి కులానికి చెందిన కుటుంబంలో 1827 ఏప్రిల్ 11న జన్మించాడు. ఆయన తండ్రి గోవిందరావు మొదట్లో కూరగాయలు అమ్మేవాడు. కాలక్రమేణా పీష్వా పరిపాలనాకాలంలో పూల వ్యాపారం చేయడంవల్ల వారి ఇంటి పేరు ఫూలేగా మార్పు చెందింది. జోతిరావ్కి సంవత్సరం వయస్సు రాకుండానే తల్లి తనువు చాలించింది. 7 సంవత్సరాల వయస్సులో ఫూలే ఒక మరాఠీ పాఠశాలలో ప్రాథమిక విద్యనభ్యసించాడు. తరువాత చదువు మానివేసి వ్యవసాయంలో తండ్రికి సాయంగా ఉండేవాడు. అతి తక్కువ కాలం పాఠశాలకు వెళ్ళినప్పటికీ ఫూలేకి పుస్తక పఠనం పట్ల ఆసక్తి ఎక్కువ. ప్రతి రోజూ నిద్రకుపక్రమించే ముందు లాంతరు వెలుతురులో చదువుకునే వాడు. జోతిరావు చదువుపట్ల ఆసక్తిని గమనించిన ఒక ముస్లిం టీచర్, ఇంటి ప్రక్కనే ఉండే ఒక క్రైస్తవ పెద్దమనిషి జోతిరావ్ తండ్రిని ఒప్పించి ఆయన విద్యాభ్యాసం కొనసాగేలా చేశారు. ఆయన 1841లో స్కాటిష్ మిషన్ పూణేలో నడుపుతున్న పాఠశాలలో చేర్పించాడు. సదాశివ భిల్లాల్ గోవింద్ అనే బ్రాహ్మణునితో ఫూలే పరిచయం జీవితకాల స్నేహంగా మారింది. చిన్నప్పుడే మానవ హక్కుల ప్రాథమిక సూత్రాలపై జ్ఞానాన్ని సంపాదించాడు ఫూలే. జోతిరావు కు చిన్నప్పటి నుంచే శివాజీ అంటే అభిమానం ఎక్కువ. శివాజి, జార్జ్ వాషింగ్టన్ల జీవిత చరిత్రలు ప్రభావితం చేయడంవల్ల దేశభక్తి,నాయకత్వ గుణాలు అలవాటయ్యాయి. థామస్ రచించిన 'మానవ హక్కులు' పుస్తకం అతని ఆలోచనలను ప్రభావితం చేసింది. అమెరికా స్వాతంత్ర్యపోరాటం అతనిని ప్రభావితం చేయడమే కాకుండా మానవత్వపు విలువలైన స్వేచ్ఛ, సమానత్వం గురించి లోతుగా ఆలోచింపచేసింది. గులాంగిరి, పూణే సత్య సోధక సమాజ నివేదిక, తృతీయ రత్న, ఛత్రపతి శివాజీ, రాజ్భంస్లే యాంఛ, విద్యాకాథాతిల్, బ్రాహ్మణ్ పంతోజి మొదలైనవి మహాత్మ ఫూలే ముఖ్య రచనలు. 13 ఏళ్ళ ప్రాయంలో జోతిరావు 9 సంవత్సరాల సావిత్రితో వివాహం జరిగింది. విద్యాభ్యాసం పూర్తయిన తర్వాత ఆయన తన కుటుంబవ్యాపారమైన పూలవ్యాపారం ప్రారంభించాడు. 1848లో జరిగిన తన బ్రాహ్మణ స్నేహితుడి వివాహంలో ఫూలే, బిసి 'మాలి' కులానికి చెందిన వాడవడం వల్ల కుల వివక్షకు గురయ్యాడు. ఆ క్షణం నుండి కుల వివక్షపై పోరాడాలని నిశ్చయించుకున్నాడు. కుల విధానంలో ఆయన బ్రాహ్మణులను విమర్శించడమే కాకుండా సమాజంలో వారి ఆధిపత్యాన్ని వ్యతిరేకించాడు. జ్ఞాన సంపదకు అందరికీ అవకాశం ఇవ్వక పోవడానికి ఆయన అభ్యంతరం తెలిపాడు. బ్రాహ్మణాధిపత్యాన్ని వ్యతిరేకిం చవలసినదిగా సామాన్యుల్ని ప్రోత్సహించాడు. సమాజంలో సగభాగంగా ఉన్న స్త్రీలు అభివృద్ధి చెందకపోతే సమాజం అభివృద్ధి చెందదని ఫూలే భావించాడు. అందువల్ల స్త్రీలు విద్యావంతులు కావాలని నమ్మాడు. ఇతరులకు ఆదర్శంగా ఉండాలని ముందుగా తన భార్య సావిత్రిని పాఠశాలకు పంపాడు. 1848 ఆగస్టులో బాలికలకు పాఠశాల స్థాపించాడు. ఈ పాఠశాలలో అన్ని కులాలకు ప్రవేశం కల్పించడం, అంటరానివారికి కూడా బోధించవలసి రావడంతో ఉపాధ్యాయు లెవరూ ముందుకు రాలేదు. చివరకు జోతిరావు పులే తనభార్య సావిత్రి సహాయంతో పిల్లలకు పాఠాలు బోధించేలా చేశాడు. పాఠశాల నిర్వహణలో అనేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొన్నాడు. కొంతకాలం పాఠశాలను నిర్వహించలేక మూసివేశాడు. అయినా పట్టు వదలక తన మిత్రులైన గోవింద్, వల్వేకర్ల సహాయంతో పాఠశాలను పునఃప్రారంభించాడు. క్రమంగా ఆదరణ పెరగడంతో 1851-52లో మరో రెండు పాఠశాలలు స్థాపించాడు. బ్రిటిష్ ప్రభుత్వం ప్రాథమిక విద్యను నిర్లక్ష్యం చేయడాన్ని ఫూలే విమర్శించేవాడు. ఆనాడు సమాజంలో బాల్య వివాహాలు సర్వసాధారణంగా జరిగేవి. ముసలివారికిచ్చి పెళ్ళి చేయడంవల్ల చిన్నతనంలోనే మహిళలు వితంతువులయ్యేవారు. వీరు మళ్ళీ వివాహం చేసుకోవడానికి సమాజం అంగీకరించేదికాదు. అందువల్ల వితంతు పునర్వివాహాల గురించి ఫూలే ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చాడు. స్వయంగా వితంతువులకు వివాహాలు జరిపించాడు. 1864లో "బాలహత్య ప్రతిబంధక్ గృహ" స్థాపించి, వితంతువులైన గర్భిణీ స్త్రీలకు అండగానిలిచాడు. దేశంలోనే ఇటువంటి కేంద్రం స్థాపించడం ఇదే మొదటిసారి. 1872లో ఈ కేంద్రంలో జన్మించిన ఒక బ్రాహ్మణ వితంతువు కుమారుణ్ణి ఫూలే దత్తత తీసుకున్నాడు. 1873 సెప్టెంబరు 24న సత్య శోధక సమాజాన్ని ఫూలేస్థాపించాడు.దేశంలోనే ఇది మొట్టమొదటి సంస్కరణోద్యమం. శూద్రులను బ్రాహ్మణ చెర నుండి కాపాడటమే ఈ ఉద్యమ ముఖ్య ఉద్దేశం. ఈ సంస్థ సభ్యులు పురోహితుల అవసరం లేకుండానే దేవుణ్ణి పూజించేవారు. కుల, మత వివక్ష లేకుండా ప్రతి ఒక్కరికి సభ్యత్వం కల్పించేవారు. వేదాలను పవిత్రంగా భావించడాన్ని ఫూలే వ్యతిరేకించాడు. విగ్రహారాధనను ఖండించాడు. 1891లో ప్రచురించిన సార్వజనిక్ ధర్మపుస్తక్ మత, సాంఘిక విషయాలపై ఫూలే అభిప్రాయాలను తెలియచేస్తుంది. స్త్రీ, పురుషుల మధ్య లింగవివక్షను ఫూలే విమర్శించాడు. సమానత్వం, స్వేచ్ఛ, ఐకమత్యంతో కూడిన సమసమాజాన్ని కాంక్షించాడు. 1853లో వితంతు మహిళల అనాథ శిశువుల కోసం సేవాసదనం ప్రారంభించాడు. ఈ తరహాలో ఒక భారతీయ హిందువు ఒక సంస్థను ప్రారంభించడం అదే మొదటిసారి. 1868లో తన ఇంటి దగ్గరున్న స్నానాల తొట్టి వద్ద స్నానం చేసేందుకు అంటరాని వారికి కూడా అనుమతి ఇచ్చాడు. 1869లో "పౌరోహిత్యం యొక్క బండారం" పుస్తక రచన చేశాడు. 1877లో సత్యశోధక సమాజం తరపున 'దీనబంధు' వార పత్రిక ప్రారంభించాడు. 1880లో భారత ట్రేడ్ యూనియన్ ఉద్యమ పితామహుడు లోఖాండేతో కలసి రైతులను, కార్మికులను సంఘటితం చేసేందుకు ప్రయత్నించాడు. 1873లో 'గులాంగిరి' (బానిసత్వం) పుస్తకం ప్రచురించాడు. దీనిలో బ్రాహ్మణీయ అమానుష సూత్రాలను, శూద్రులు-అతి శూద్రులపై బ్రాహ్మణుల క్రూర వైఖరిని ఫూలే తులనాత్మకంగా పరిశీలించాడు. సహపంక్తి భోజనానికి సంసిద్ధత ప్రకటించాడు. 1883లో కల్టివేటర్స్ విప్కార్డ్ (సేద్యగాడి చెర్నకోల) పుస్తక రచన పూర్తిచేశాడు. ఏప్రిల్లో బొంబాయిలో జరిగిన ఒక సమావేశంలోపుస్తకాన్ని వినిపించాడు. 1885లో సత్యసారాంశం ప్రచురిం చాడు. ఇదే సమయంలో ప్రచురితమైన తన 'హెచ్చరిక' (వార్నింగ్) బుక్లెట్లో ప్రార్థనా సమాజం, బ్రహ్మసమాజం తదితర బ్రాహ్మణీయ సంస్థలమీద తీవ్ర విమర్శలు చేశాడు. 1891లో ఫూలే రచించిన 'సార్వజనిక్ సత్యధర్మ పుస్తకం' ఆయన మరణాంతరం ప్రచురితమైంది. ఇందులో చాతుర్వర్ణ వ్యవస్థను దుయ్యబట్టాడు. మద్యపానాన్ని వ్యతిరేకించి, 1888లో మున్సిపాలిటీ అధ్యక్షునికి మద్యం షాపులను మూసి వేయవలసిందిగా ఉత్తరం వ్రాశాడు. ఆయన వ్రాసిన 33 ఆర్టికల్స్ గల సార్వజనిక్ సత్యధర్మ పుస్తకంలో కుటుంబ సృష్టి నియమాల గురించి వివరిస్తూ ప్రపంచం మొత్తాన్ని ఒక కుటుంబంగా వ్యక్తీకరించాడు. ప్రతి ఒక్కరికి సమాన స్వేచ్ఛ హక్కును తీర్మానించాడు. సత్యశోధక సమాజం తరపున ప్రారంభించిన 'దీనబంధు' వారపత్రికలో రైతులు కార్మికుల సమస్యలు, బాధలు వివరించేవాడు. శెత్కర్యాచ అస్సోడ్ (కల్టివేటర్స్ విప్కార్డ్) పుస్తకం సామాజిక ప్రాముఖ్యం గలది. భారతదేశంలో కులం గురించిన సిద్ధాంతాన్ని శాస్త్రీయంగా రూపొందించిన తొలి దార్శనికుడు ఫూలే. దుర్మార్గమైన కులవ్యవస్థ సమూలంగా నిర్మూలన కావాలని ఆయన కోరుకున్నాడు. ఆయన ఆలోచనలకి, విశ్లేషణకి 'గులాంగిరి' అద్దం పడుతుంది. మనుషుల చుట్టూ బ్రాహ్మణులు చుట్టిన దాస్యపు సంకెళ్ళ నుండి వాళ్ళు విముక్తికావడం, తోటి శూద్రుల నిజపరిస్థితిని బహిర్గతం చేయడం, ఇవి ఏకాస్త విద్యనైనా నేర్చిన శూద్రసహోదరుల కర్తవ్యాలు. ప్రతి గ్రామంలోనూ శూద్రులకు పాఠశాలలు కావాలి. కానీ వాటిలో బ్రాహ్మణ ఉపాధ్యాయులు మాత్రం వద్దన్నాడు. దేశమనే దేహానికి శూద్రులు ప్రాణం, రక్తనాళాలలాంటి వాళ్ళు అని చెప్పాడు. మహాత్మాఫూలే ఆధునిక భారతదేశ సమాజంలో అందరికంటే గొప్ప శూద్రుడు. హిందూ సమాజంలో అగ్రకులాలవారి బానిసలుగా బతుకుతున్న కిందికులాల వారిలో తమ బానిసత్వంపట్ల ఆయన చైతన్యం రగిలించారు. సామాజిక ప్రజాస్వామ్యం సాధించటం భారత దేశానికి ముఖ్యమనే మహత్తర సందేశాన్ని అందించిన మహాత్మ ఫూలే తన గురువు అని డా బి.ఆర్. అంబేద్కర్ ప్రకటించారు. దక్షిణాఫ్రికా జాతీయోద్యమ నాయకుడు నెల్సన్ మండేలా భారతదేశ పర్యటనకు వస్తున్న సందర్భంలో ఆ మహనీయునికి సమర్పించాలని నిర్ణయించుకొన్న గౌరవకానుక మహాత్మ ఫూలే రచించిన మహత్తర గ్రంథం 'గులాంగిరి'. సమాజంలో వెనుకబడిన వర్గాల ప్రజలు, మహిళల అభ్యున్నతికోసం చేసిన కృషికి ఆయనకు 'మహాత్మ' బిరుదు ఇచ్చారు. దీర్ఘకాల జబ్బుతో బాధపడుతూ నిరంతరం సమసమాజ స్థాపన కోసం పరితపించిన మహాత్మ ఫూలే 1890 నవంబరు 28న కన్నుమూశాడు.

# పూలే జీవితం నేటి తరానికి మార్గదర్శం

**బడుగుల అభ్యున్నతి కోసం పూలే చేసిన కృషి చిరస్మరణీయం**

**అసమానతలకు చదువే ప్రధానమని నమ్మిన పూలే**



**కొత్తగూడెం: ఏప్రిల్ 11 (మీడియా టుడే )**
సామాజిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగించడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, అంబేద్కర్ సెంటర్లో సామాజిక సంఘాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పూలే 199వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం జరిగిన సభలో సాబీర్ పాషా మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పూలే చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. సమాజంలో నెలకొన్న అసమానతలను తొలగించేందుకు చదువు ఒక్కటే ప్రధాన మార్గమని నమ్మిన మహనీయుడు పూలే అని పేర్కొన్నారు. మహిళా విద్య, సామాజిక సమానత్వం కోసం ఆయన చూపిన బాటలో ప్రతి ఒక్కరూ నడవాలనిఆశయ సాధన కోసం కంకణబద్ధులై ఉండాలని పిలుపునిచ్చారు. పూలే జీవితం నేటి తరానికి గొప్ప మార్గదర్శి అని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, సామాజిక, ప్రజా సంఘాల నాయకులు వంగ వెంకట్, బొమ్మెర శ్రీనివాస్, చందర్ రావు, లింగేశ్ తదితరులు పాల్గొన్నారు. సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్'లో సిపిఐ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు, చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు, ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య మాట్లాడుతూ కుల వివక్ష లేని సమాజాన్ని నిర్మించేందుకు ఆయన పడిన తపనను కొనియాడారు. నేటి తరానికి పూలే జీవితం ఒక మార్గదర్శి అని ఆలోచనలను గ్రామగ్రామాన తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అట్టడుగు వర్గాల విముక్తి కోసం పూలే చేసిన పోరాటాన్ని స్మరించుకుంటూ ఆచరించాలని కోరారు కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు భూక్యా శ్రీనివాస్, ఎస్ వి రమణమూర్తి, నేరెళ్ల రమేష్, నాయకులు పి సత్యనారాయణాచారి, గుగులోత్ నగేష్, నదీమ్, సోమయ్య, ఆఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ “దళిత రత్న” అవార్డు గ్రహీత కోటపాటి రుక్మారావుకు సన్మానం

**షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ మరియు మహనీయుల జయంతోత్సవ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :** ఈ నెల 5వ తేదీన హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో నిర్వహించిన కార్యక్రమంలో, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఫోరం ఖమ్మం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు రాష్ట్ర ప్రభుత్వ “దళిత రత్న” అవార్డు అందుకొని విశిష్ట గౌరవాన్ని పొందారు. ఈ సందర్భంగా జిల్లా డిప్యూటీ డైరెక్టర్ మరియు జిల్లా బిసి అభివృద్ధి అధికారి జి. జ్యోతి ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ, రుక్మరావు దళితరత్న అవార్డు పొందటం మనందరికీ గర్వకారణమని, రాష్ట్రస్థాయిలో ఖమ్మం జిల్లా ఖ్యాతిని ఇనుమడింపజేసినందుకు అభినందనలు తెలిపారు. ఈ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ విద్యార్థుల చదువుపట్ల వారి బాగోగుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ అందరు కూడా మంచి పేరు సంపాదించుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎం.డి. అస్లాం ఖాన్, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఫోరం కార్యదర్శి నెల్లూరు నాగేశ్వరరావు, టీఎన్జీవోస్ ఈసీ మెంబర్ ఎన్. విజయ, టౌన్ సభ్యుడు కె. పవన్ కుమార్, అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్స్ గ్రేసమ్మ, వెంగళరావు, ఎస్సీ వెల్ఫేర్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ వెక్కిరాల, ఎం.డి. రహీముద్దీన్, బీసీ వెల్ఫేర్ సూపరింటెండెంట్ ఎం. చంద్రశేఖర్, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు ఎస్. వెంకట్ రెడ్డి, కె. నరేందర్ రెడ్డి, ఆర్. నాగరాజు, క్లాస్-4 కార్యదర్శి వెంకటరమణ, ఎస్సీ వెల్ఫేర్ ఉద్యోగులు రాకేష్, ఎం.డి. ఫాతిమా, ఆర్. రామదేవి, ఎం. విజయలక్ష్మి, టి. వెంకటేశ్వర్లు, ఎస్. రవి కిరణ్, రమ్య, డిపిఓ కళ్యాణ్ చక్రవర్తి, బిసి వెల్ఫేర్ ఉద్యోగులు రాజిత, శారద, శ్రావంతి, ఎల్. వెంకటేశ్వర్లు, హరీష్, మైనారిటీ ఉద్యోగులు పాషా తదితరులు పాల్గొన్నారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**- జిల్లా వైద్యశాఖ అధికారి డా. తుకారాం రాథోడ్**




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,ఏప్రిల్11(మీడియా టుడే):** ఆరోగ్య వారం కార్యక్రమాలలో భాగంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక -- 99 రోజుల కార్యక్రమంలో ఈ రోజు లిడ్రగ్ కంట్రోల్ అండ్ రెగ్యులేటరీ స్ట్రెంథెనింగ్ డే ను పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా మత్తు పదార్థాల నియంత్రణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడినట్లు జిల్లా వైద్యశాఖ అధికారి డా. తుకారాం రాథోడ్ తెలిపారు. ఈ సందర్భంగా కొత్తగూడెంలో నిర్వహించిన డ్రగ్ అవగాహన ర్యాలీలో డా. తుకారాం రాథోడ్ పాల్గొని ప్రజలకు మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, చెడు అలవాట్లకు లోనుకాకుండా ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అనుసరించాలని సూచించారు. సమాజంలో ప్రతి ఒక్కరూ మత్తు పదార్థాల నియంత్రణలో భాగస్వాములు కావాలని, కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు, యువజన సంఘాలు కలిసి చైతన్యం పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో మత్తు పదార్థాల వినియోగాన్ని అరికట్టేందుకు ప్రజల్లో అవగాహన పెంపొందించడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని, ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. సాయి కళ్యాణ్, ప్రోగ్రాం ఆఫీసర్ డా. ప్రతాప్ మరియు ఇతర వైద్య అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సమానత్వంకై మహాత్మా జ్యోతిబాపూలే చేసిన కృషి చిరస్మరణీయం

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య**



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,ఏప్రిల్ 11, 2026:** సామాజిక న్యాయం, విద్యా విస్తరణ, సమానత్వం కోసం మహాత్మ జ్యోతిబాపూలే చేసిన కృషి చిరస్మరణీయమని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. మహాత్మ జ్యోతిబాపూలే జయంతిని పురస్కరించుకొని శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశం మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసం చాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, వివిధ శాఖల అధికారులు, బి. సి. సంఘాల ప్రతినిధులతో కలిసి మహాత్మ జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సామాజిక న్యాయం, విద్యా విస్తరణ, సమానత్వం కోసం మహాత్మ జ్యోతిబాపూలే విశేష కృషి చేశారని తెలిపారు. పేదలు, మహిళలు, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి అందించిన సేవలు అందరికీ స్ఫూర్తిదాయకమని తెలిపారు. మహనీయుల ఆశయాలను ఆదర్శంగా తీసుకొని సమాజంలో సమానత్వం కోసం, అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, వివిధ బి.సి. సంఘాల ప్రతినిధులు, వసతి గృహ సంక్షేమ అధికారులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఐలాపూర్‌లో హైడ్రా అక్రమ నిర్మాణాలు కూల్చివేతలు

**860 ఎకరాల భూమి స్వాధీనం, 15 వేలకోట్ల విలువ**





**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఏప్రిల్ 11 :** పటాన్ చెరు నియోజకవర్గంలోని అమీన్ పూర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఐలాపూర్ విలేజ్ లో హైడ్రా అక్రమ నిర్మాణాలను కూల్చివేసింది. ప్రభుత్వ స్థలాలు ఆక్రమించి ఆరాంతస్తుల భవనం నిర్మించారని హైడ్రా కు కంప్లైంట్ అందింది. కంప్లైంట్ పై విచారణ చేసిన హైడ్రాక్ కమిషనర్ రంగనాథ్ ఐలాపూర్ విలేజ్ లో విచారణ చేపట్టారు. అక్రమాలు జరిగినట్టు తేలడంతో శనివారం భారీ ఎత్తున పోలీసులు మోహరించి కబ్జా చేసిన భవనాలను కూల్చివేశారు. కబ్జాదారులకు అనేకమార్లు చెప్పినప్పటికీ ఏమాత్రం పట్టించుకోలేదు. కోర్టులు సైతం యధాస్థితి కొనసాగించాలని చెప్పినప్పటికీ, అక్రమార్కులు పట్టించుకోకుండా నిర్మాణాలు చేపట్టారు. హైడ్రా హెచ్చరించినప్పటికీ బే ఖాతా ర్ చేస్తూ అక్రమార్కులు నిర్మాణాలు చేపట్టారు. మున్సిపల్, రెవెన్యూ , పోలీస్ ల సమక్షంలో అక్రమ నిర్మాణాలను హైడ్రా కూల్చివేసింది. ఐలాపూర్ లో మొత్తం 1260 ఎకరాలు ప్రభుత్వ భూమి గా హైడ్రా తెలిసింది, 8 40 ఎకరాలను స్వాధీనం చేసుకుంది ఈ భూమి విలువ సుమారు 15 వేల కోట్ల వరకు ఉంటుంది.

**సీఎం రేవంత్ రెడ్డికి పాలాభిషేకం.**

ఐలాపూర్ విలేజ్ లో ప్లాట్ లో ఓనర్లు సీఎం రేవంత్ రెడ్డికి పాలాభిషేకం చేశారు. గత 45 సంవత్సరాల క్రితం రిజిస్ట్రేషన్ ప్లాట్లు కొనుగోలు చేసినప్పటికీ, కొందరు అక్రమార్కులు కబ్జా చేసి తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ప్లాట్లు కొనుగోలు చేసిన ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. 45 ఏళ్లుగా ప్రభుత్వాల చుట్టూ తిరుగుతున్న తమను పట్టించుకున్న నాధుడే లేదని ఆవేదన చేశారు. సీఎం రేవంత్ రెడ్డి వచ్చిన తర్వాత హైడ్రా ఏర్పాటు చేసి తమ ప్లాట్లను కాపాడిన సీఎం రేవంత్ రెడ్డికి పాలాభిషేకం చేశారు. అక్రమంగా నిర్మించిన అపార్ట్మెంట్ పై స్టే లేదు : హైడ్రా ఐలాపూర్ లో అక్రమంగా నిర్మించిన అపార్ట్మెంట్ పై స్టే లేదు. భవనం చాలాకాలంగా ఖాళీగా ఉంటుంది. కబ్జాదారులు కొంతమందిని అపార్ట్మెంట్లో ఉంచి వారంతా కిరాయికి ఉంటున్నట్టు నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని, అన్ని డాక్యుమెంట్లను పరిశీలించిన అనంతరమే కూల్చివేతని చేపట్టామన్నాని హైడ్రా పేర్కొంది.

## నిరుపేద కుటుంబాలకు వెన్నుదన్నుగా

# యలమందల జగదీష్ (అందరివాడు

**20 నిరుపేదలకు కుటుంబాలకు నెలకు సరిపడ నిత్యవసర సరుకుల, 25కేజీల బియ్యం పంపిణీ**

**ప్రెస్ క్లబ్ లో ఘనంగా యలమందల జగదీష్ జన్మదిన వేడుకలు**







**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :** ఆపదలో ఉన్న 20 నిరుపేద కుటుంబాల వారికి నెలకు సరిపడా నిత్యవసర సరుకులు, 25కేజీల బియ్యం పంపిణీ చేసి ఆ కుటుంబాలకు వెన్నుదన్నుగా ఎలక్ట్రానిక్ మీడియా ఖమ్మం నగర అధ్యక్షులు, నాయి బ్రాహ్మణ సేవా సంఘం నగర ప్రెసిడెంట్ గా యలమందల జగదీష్ నిలిచారు. తన జన్మదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం రాత్రి ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 1వ డివిజన్ కైకొండాయిగూడెంకు చెందిన పేద ప్రజలకు సహాయం చేయడం తన బాధ్యతగా యలమందల జగదీష్ నిరూపించుకున్నారు. ఈ సందర్భంగా యలమందల జగదీష్ మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే మానవత్వమని, మానవసేవే.. మాధవసేవ అన్నారు. ఈ సందర్భంగా కైకొండాయిగూడెం పేద ప్రజలు మాట్లాడుతూ.. వేసవికాలం కావడం, ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న కులాలకతీతంగా మా పేద కుటుంబాలకు నెల రోజులకు సరిపడే నిత్యవసర సరుకులు, 25 కేజీల బియ్యం అందజేసి మా కుటుంబాలకు పెద్దన్నగా జగదీష్ అన్న నిలిచాడని ఆయన చేసిన మేలు మరచిపోమని, ఏదో ఒక రకంగా ఆయన రుణాన్ని తీర్చుకుంటామని కుటుంబ సభ్యుల సాక్షిగా హామీ ఇచ్చారు. మా కడుపులు నింపి మమ్ములను ఆదుకున్న జగదీష్ అన్న నిండు నూరేళ్లు, ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని వారు దీవించారు. ఈ సందర్భంగా యలమందల జగదీష్ జన్మదినాన్ని పురస్కరించుకొని భారీ కేక్ కట్ చేసి పాల్గొన్న ప్రతి ఒక్కరికి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు,జగదీష్ అన్న యువసేన (వైజెఎస్), స్నేహితులు పెద్ద ఎత్తున పాల్గొని బొకేలు, శాలువలతో జగదీష్ ను ఘనంగా సన్మానించారు. అదేవిధంగా ఖమ్మం ప్రెస్ క్లబ్ లోని జర్నలిస్టుల మధ్య, నాయి బ్రాహ్మణ సేవా సంఘం కార్యాలయంలో, దొడ్డి కొమరయ్య సినిమా కార్యాలయంలో, ఎల్.హెచ్.పి.ఎస్ ఆధ్వర్యంలో, విద్యానగర్ కాలనీలో యలమందల జగదీష్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో కైకొండాయిగూడెం గ్రామ ప్రజలు, మీడియా మిత్రులు, స్నేహితులు, నాయి బ్రాహ్మణ సేవాసంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సంస్కరణల పితామహుడుకి ఘన నివాళులు

**ఘనంగా అణగారిన వర్గాల ఆశాజ్యోతి పూలే జయంతి వేడుకలు**

**జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో**



**మందమర్రి / మీడియా టుడే ఏప్రిల్ 11 2026:** మందమర్రి జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా సామాజిక సమానత్వానికి మార్గదర్శి మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు. ఆ మహనీయుడికిజాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నివాళులు. సామాజిక న్యాయం, సమానత్వం కోసం జీవితాన్ని అంకితం చేసిన మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు మందమర్రి పట్టణంలో ఘనంగా నిర్వహించారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పట్టణ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని సంఘం పట్టణ అధ్యక్షుడు సకినాల శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించగా, గౌరవ అధ్యక్షులు పోలు శ్రీనివాస్,బోలిశెట్టి రాజన్న పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం పూలే ఆశయాలను స్మరించుకుంటూ ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే భారతదేశంలో సామాజిక సంస్కరణల పితామహుడిగా నిలిచారని తెలిపారు. 1827లో మహారాష్ట్రలో జన్మించిన పూలే, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం పోరాడారని గుర్తుచేశారు. మహిళా విద్యకు శ్రీకారం చుట్టిన మహనీయుడిగా, తన భార్య సావిత్రిబాయి పూలేతో కలిసి మొదటి బాలికల పాఠశాలను స్థాపించడం ద్వారా సమాజంలో విప్లవాత్మక మార్పుకు నాంది పలికారని పేర్కొన్నారు. కుల వివక్ష, అణచివేతకు వ్యతిరేకంగా పోరాడిన పూలే, “విద్యే విముక్తికి ఆయుధం” అనే సిద్ధాంతంతో సమాజంలో చైతన్యం తీసుకువచ్చారని అన్నారు. ఆయన స్థాపించిన సత్యశోధక సమాజం ద్వారా సమానత్వం, స్వాభిమానానికి బాటలు వేసారని వివరించారు. ప్రస్తుత సమాజంలో కూడా పూలే ఆశయాలు ఎంతో ప్రాసంగికమని, ఆయన చూపిన మార్గంలో నడవడం ద్వారా మాత్రమే సమానత్వ సమాజాన్ని నిర్మించగలమని నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి బత్తుల సతీష్, వర్కింగ్ కోశాధికారి కడాలి శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ బేర వేణుగోపాలరావు, పారుపల్లి శివరామకృష్ణ, ఎదులాపురం రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. వెంకటేష్, ప్రచార కార్యదర్శి నర్సోజి, ఎగ్జిక్యూటివ్ వర్కింగ్ ప్రెసిడెంట్ గట్ల సారంగపాణి, కార్యదర్శులు పెండ్యాల గౌతం, పోలు సంపత్, పోలు కుమార్, మడ పోయిన శంకర్, బోలు శ్రీనివాస్, చింతల రమేష్, సంతోష్ చారి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి అంటే శంకరన్న

**శంకరన్న అంటే అభివృద్ధి**

**అభివృద్ధికి కేరాఫ్ గా మారిన శంకరన్న**

**నియోజకవర్గంలో 3,000/-వేల ఇందిరమ్మ ఇండ్లు పూర్తి**

**నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు డబల్ రోడ్లు మంజూరు**

**ప్రతి గ్రామానికి ప్రత్యేక బస్సులు ఏర్పాటు**

**గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం పదేళ్ల కాలంలో ఒక్క రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదు**

**సమస్య ఉందని చెప్తే వెంటనే పరిష్కారం**

**గూడూరు సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా**



**కొత్తూర్ ఏప్రిల్ 11 (రంగారెడ్డి జిల్లా మీడియా టుడే**

అభివృద్ధి అంటే శంకరన్న.. శంకరన్న అంటే అభివృద్ధి అని షాద్ నగర్ నియోజకవర్గ ప్రజలు అంటున్నారని గూడూరు సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా అన్నారు.షాద్ నగర్ నియోజకవర్గంలో సమస్య ఉందని తెలిస్తే వెంటనే స్పందించి పరిష్కారమయ్యే వరకు వదిలిపెట్టని వ్యక్తి మన అందరికీ ప్రియతమ నాయకుడు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అని అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని సుందరంగా తీర్చిదిద్దుతున్నారని కొని యాడారు. రేషన్ కార్డ్స్,ఇందిరమ్మ ఇండ్లు,ఉచిత బస్సు,గృహజ్యోతి, గ్యాస్,సిసి రోడ్లు,పేదలకు సన్యాబియ్యం, రైతులకు రుణమాఫీ,అండర్ డ్రైనేజ్ పనులతో దూసుకుపోతున్నారని ఆయన అన్నారు. ఇప్పటివరకు నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేస్తే 3,000 ఇండ్లు పూర్తి చేసిన ఘనత శంకరన్నకే దక్కుతుందని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల కాలంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇచ్చిన పాపాన పోలేదని విమర్శించారు .నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు డబల్ రోడ్లు,కనెక్టింగ్ రోడ్లు మంజూరు చేశారని చెప్పారు.డబల్ రోడ్ల పనులు చురుగ్గా సాగుతున్నాయని అన్నారు.ప్రతి గ్రామానికి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారని ఆయన అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత నియోజకవర్గం అభివృద్ధిలో దూసుకుపోతుందని చెప్పారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన పట్టణ నాయకులు



**కోదాడ, ఏప్రిల్ 11 (మీడియా టుడే)–:**

కోదాడ పట్టణంలోని వేమూరి ఫంక్షన్ హాల్ లో శనివారం రామిశెట్టి మస్తాన్ రావు కృష్ణవేణి లా కుమారుడు వివాహానికి ప్రముఖ నాయకులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. మున్నూరు కాపు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నూనా సులోచన మాట్లాడుతూ, రాబోయే రోజుల్లో నూతన వధూవరులు పిల్లాపాపలతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆశీర్వదించారు. హిందూ సాంప్రదాయాలు భాగంగా హనుమాన్ చాలీసా వివాహ కార్యక్రమములో ఆలపించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ మున్సిపాలిటీ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు, బిజెపి నాయకులు కనగాల నారాయణ, గోదేశీ లక్ష్మణ్, హనుమంతరావు, జల్లా జనార్ధన్, ప్రవీణ్, కోదాడ పట్టణ కౌన్సిలర్స్ తోట జ్యోతి శ్రీనివాస్, నరసయ్య, ఉదయశ్రీ హరిప్రసాద్, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## డీ అడిక్షన్, కౌన్సెలింగ్ కేంద్రం ప్రారంభం

**జీజీహెచ్ లో ప్రారంభించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే**




**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే ,ఏప్రిల్ 11**

రాజన్న సిరిసిల్ల కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ వారోత్సవాల్లో ఏర్పాటు చేసిన డీ అడిక్షన్ కౌన్సెలింగ్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే తో కలిసి శనివారం ప్రారంభించారు. అలాగే డెడికేటెడ్ సెమీ ఐసీయూ వార్డును ప్రారంభించి.. అక్కడ అందించే సేవలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా డ్రగ్స్ తో కలిగే నష్టాలపై అవగాహన రోజు సందర్భంగా జిల్లా కేంద్రంలోని జీజీహెచ్ లో ప్రారంభించామని తెలిపారు. డ్రగ్స్ నియంత్రణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపు నిచ్చారు. డ్రగ్స్ తో కలిగే నష్టాలపై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.

**కోర్టు నిర్మాణ పనుల పరిశీలన**

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నూతన కోర్టు భవన పనులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ శనివారం పరిశీలించారు. పనుల పురోగతి పై ఆరా తీసి.. ఆర్ అండ్ బీ అధికారులకు పలు సూచనలు చేశారు. పనుల్లో వేగం పెంచాలని సూచించారు. కార్యక్రమంలో జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రవీణ్ కుమార్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ రజిత, ఆర్ ఎంఓ డాక్టర్ సంతోష్ కుమార్, తహసీల్దార్ మహేష్ కుమార్, ఆర్ అండ్ బీ అధికారులు, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైద్యులు సూచించిన విధంగా మాత్రమే మందులు విక్రయించాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**




**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,ఏప్రిల్ 11, 2026:**

వివిధ వ్యాధుల నియంత్రణకు వైద్యులు సూచించిన విధంగా మాత్రమే మందుల దుకాణాల నిర్వాహకులు మందులు విక్రయించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఔషధ నియంత్రణ పరిపాలన శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ర్యాలీని డ్రగ్స్ ఇన్స్పెక్టర్ చందన, ఈగల్ ఫోర్స్ సి.ఐ. రవికుమార్, కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ప్రతినిధులు చంద్రశేఖర్, సుధాకర్ లతో కలిసి జెండా ఊపి ప్రారంభించి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మందుల దుకాణాల నిర్వాహకులు, వైద్యులు సూచించిన ప్రస్క్రిప్షన్ ప్రకారం మాత్రమే ప్రజలకు మందులను విక్రయించాలని తెలిపారు. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా వైద్య సేవలు అందించడం జరుగుతుందని, నిష్ణాతులైన వైద్యులు ప్రభుత్వ ఆసుపత్రులలో అందుబాటులో ఉన్నారని తెలిపారు. ప్రజలు సొంత ఆలోచన ప్రకారం మందులు, సిరప్ లు వినియోగించకూడదని, వైద్యులను సంప్రదించి వారి సూచన మేరకు మందులు వినియోగించాలని తెలిపారు. నార్కోటిక్, నిషేధిత డ్రగ్స్ విక్రయం, వినియోగంపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, మందుల విక్రయంలో మందుల దుకాణాల నిర్వాహకులు సమిష్టిగా ఉండాలని, సరైన ప్రిస్క్రిప్షన్ లేకుండా ఎలాంటి మందులను విక్రయించకూడదని తెలిపారు. మందుల షాపుల నిర్వాహకులు సరైన అర్హత, అనుమతి తప్పనిసరిగా కలిగి ఉండాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో 7 పడకలతో ఏర్పాటు చేసిన డ్రగ్స్ డి – అడిక్షన్ సెంటర్ ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత, ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు వేదవ్యాస్, ఆర్.ఎం.ఓ. భీష్మ, వైద్యాధికారులతో కలిసి ప్రారంభించారు. మత్తు పదార్థాలకు అలవాటు పడిన వారిని సాధారణ స్థితికి తీసుకువచ్చేందుకు ఈ సెంటర్ ద్వారా వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఇంటర్, డిగ్రీ, ఐ.టి.ఐ., ఇంజనీరింగ్, మెడికల్ కళాశాలల విద్యార్థులకు మత్తు పదార్థాలు, మద్యం వలన కలిగే నష్టాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని, అధ్యాపకులు, తల్లితండ్రులు పిల్లల ప్రవర్తనలో కలిగే మార్పులపై పర్యవేక్షించాలని, ప్రవర్తన మారిన పిల్లలను డి అడిక్షన్ సెంటర్ కు తీసుకురావాలని తెలిపారు. ఈ సెంటర్ నిర్వహణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక నిధులు కేటాయించడం జరుగుతుందని, స్వచ్ఛంద సంస్థలు డ్రగ్స్ నియంత్రణపై అధికారుల సమన్వయంతో పని చేయాలని తెలిపారు. మత్తు పదార్థాల రవాణా, విక్రయం అంశాలపై హెల్ప్ లైన్ నంబర్లు 14416, 1908 లలో సమాచారం అందించవచ్చని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ సందర్భంగా వైద్య విద్యార్థులతో తాము జీవితంలో ఎలాంటి మత్తు పదార్థాలు తీసుకోబోమని ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం ప్రభుత్వ వైద్య కళాశాల విద్యార్థులకు నిర్వహించిన క్రీడా పోటీలలో గెలుపొందిన వారికి బహుమతి ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో వైద్యులు డా. సునీల్ కుమార్, డా. కిరణ్ కుమార్, నర్సింగ్ అధికారులు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పూలే ఐడియాలజీ సొసైటీ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు సన్మాన కార్యక్రమం

**బచ్చలకూరి బాలరాజు జ్ఞాన తెలంగాణ రిపోర్టర్ ఖమ్మం.**

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

ఈ దేశ సామాజిక రాజకీయ పరిస్థితిని సమూలంగా మార్చి స్వేచ్ఛ సమానత్వము దిక్సూచి నందించిన మహానీయులు పూలే అంబేడ్కర్ జయంతులు కార్యక్రమంలో భాగంగా. మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా ఖమ్మం పూలే ప్రాంగణం లో మహానీయ మహాత్మ జ్యోతిరావు పూలే చిత్ర పటానికి పుష్ప నివాళులు అర్పించడం జరిగినది.ఈ సందర్భంగా బచ్చలకూరి బాలరాజు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే త్యాగాల స్వరూపం నేటి బహుజనుల సామాజిక, రాజకీయ, విద్యా చైతన్యానికి తమ అస్తిత్వ ఉద్యమాలకు నిదర్శనం ఏప్రిల్ 1827లో మహారాష్ట్ర లోని పూణేలో జన్మించిన ఆయన తన భార్య సావిత్రిబాయి పూలేతో కలిసి మహిళల విద్య కోసం కృషి చేశారు1873లో కుల నిర్మూలన కోసం ఆయన ఈ సమాజాన్ని స్థాపించారు.సామాజిక సేవలకు గుర్తింపుగా, 1888లో విఠల్‌రావు కృష్ణజీ వాండేకర్ ఆయనకు 'మహాత్మా' అనే బిరుదును ప్రదానం చేశారు.సమాజంలోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల, అగ్రకుల పేదల అభ్యున్నతికి అంకితభావంతో పోరాడిన మహనీయుడు పూలే . విద్య, సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన



చేసిన సేవలు చిరస్మరణీయం.ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సమాన సమాజ నిర్మాణానికి మనమందరం కట్టుబడాలి అని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు, ప్రజా సంఘాలు నాయకులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమ స్ఫూర్తి ప్రదాత పూలే

**-ఎస్జిపిఏటి జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య - జ్యోతి రావుపూలే కు ఘన నివాళులు**




**ఃడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

అణచివేత, కుల వివక్షకు వ్యతిరేకంగా గొంతెత్తి వెలుగు చూపిన మహాత్మా జ్యోతి రావు పూలే కోట్లాదిమంది బడుగు బలహీనవర్గాలకు ఉద్యమ స్ఫూర్తి ప్రదాత అని ఎస్జిపిఏటి జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య పేర్కొన్నారు.శనివారం నాడు రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం(ఎస్జిపిఏటి) ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి కృషిభవన్ లో ఘనంగా జరిగింది. కులవివక్షకు వ్యతిరేకంగా దళితుల హక్కుల కోసం పోరాడిన ఉద్యమకారుడు, 1848లోనే బాలికల విద్యకై ప్రత్యేకంగా పాఠశాల ఏర్పాటు చేసిన గొప్ప దార్శనికుడు జ్యోతి రావుపూలే, వారి ఆశయాలు స్ఫూర్తి గా సమాజం ముందడుగు వేయాలని అదే ఆ మహనీయునికి నిజమైన నివాళి అవుతుందని ఎస్జిపిఏటి జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య అన్నారు.ముందుగా పూలే చిత్రపటానికి ఎస్జిపిఏటి జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య, ప్రధాన కార్యదర్శి రాయలరవికుమార్ పూలమాల వేయగా, పెద్ద సంఖ్యలో హాజరైన పెన్షనర్లు నివాళులు అర్పించారు కార్యక్రమంలో జిల్లా సంయుక్త అధ్యక్షులు కనపర్తి వెంకటేశ్వర్లు,ఉపాధ్యక్షులు పెదమళ్ళసత్యనారాయణ, ఊడుగు వెంకటేశ్వర్లు, జల్లా వెంకటేశ్వర్లు, కార్యదర్శులు బెల్లంరాధాకృష్ణమూర్తి, కనపర్తి నాగప్రసాద్, యండిహుస్సన్, చాపలమడుగు సుధాకర్,జిల్లానాయకులు వీరభద్రరావు, అబ్రహం, శ్రీనివాస్,ప్రసాద్, నాగేశ్వరావు, సీనియర్ పెన్షనర్, విశ్రాంత మండల విద్యాధికారి దుగ్గినేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిరావు పూలే జయంతికి ఘణనివాళులు ఆర్పించిన సర్పంచ్, ముదిరాజు సంఘం నాయకులు

**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 11**

శనివారం రోజు మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా పెద్ద లింగాపూర్ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గన్నేరం వసంత నర్సయ్య మరియు మండల ముదిరాజ్ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఉపసర్పంచ్ ఎల్లవేని రమేష్ మాట్లాడుతూ అనగారిన వర్గాల కోసం రాజి లేని పోరాటం చేసిన రారాజు మహాత్మ జ్యోతిరావు పూలే అని అన్నారు మురికి వాడల్లో మహిళలకు అక్షరాభ్యాసం చెప్పడం కోసం ముందుగా తన భార్య సావిత్రిబాయి పూలే కు విద్య నేర్పించి ఆమె ద్వారా నిరుపేద మహిళలకు అక్షరాభ్యాసం చేయించిన మహనీయుడని మహాత్మ జ్యోతిరావు పూలే దంపతుల త్యాగ ఫలితమే నేడు ఈ దేశంలో మహిళలు మరియు అణగారిన వర్గాలకు విద్య అందడం జరుగుతుంది అన్నారు నేటి యువత మహాత్మా



జ్యోతిరావు పూలే ను ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో నడిచి సమాజ మార్పు కోసం కోసం కృషి చేయాలన్నారు ఈ కార్యక్రమంలో ముదిరాజు సంఘం అధ్యక్షులు కీర్తి మల్లయ్య బీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము రమేష్ వార్డు సభ్యులు బండారి రాని రవి ముదిరాజ్ సంఘం నాయకులు లక్ష్మణ్ ఎల్లయ్య నారాయణ పరుశురాం రాజయ్య తిరుపతి తదితరులు పాల్గొన్నారు

# షాద్‌నగర్‌లో భారీష్ పూజల ముఠా గుట్టురట్టు

**ఇద్దరు నిందితుల అరెస్ట్ - నిందితుల నుండి రూ. 6 లక్షల నగదు, స్కోడా కారు స్వాధీనం**

**అమాయకులే లక్ష్యంగా రూ. 9 లక్షల దోపిడీ.. కేసు ఛేదించిన పోలీసులు**



**వివరాలు వెల్లడించిన పోలీసులు**



గుప్తనిధులు, భారీష్ పూజల పేరుతో అమాయక ప్రజలను నమ్మించి, దోచుకుంటున్న అంతర్ జిల్లా ముఠాను షాద్‌నగర్ పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. నిందితుల వద్ద నుండి రూ. 6 లక్షల నగదుతో పాటు ఒక కారు, రెండు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.పోలీసుల వివరాల ప్రకారం.. ఏపీలోని ఎన్టీఆర్ జిల్లా కంచికచర్లకు చెందిన మక్బూల్ బాషా అనే మెకానిక్‌కు కోటేశ్వరరావు అనే వ్యక్తి పరిచయమయ్యాడు. భారీష్ పూజల ద్వారా 10 లక్షల రూపాయలను 30 లక్షలుగా మార్చవచ్చని నమ్మించిన నిందితులు, అతడిని షాద్‌నగర్ రమ్మని పిలిచారు. వారి మాటలు నమ్మిన బాషా, ఈ నెల 2వ తేదీన తన స్నేహితులతో కలిసి రూ. 9 లక్షల నగదుతో షాద్‌నగర్ చేరుకున్నారు.

**విల్లాలో బంధించి దోపిడీ:**

నిందితులు బాషాను పట్టణంలోని సి.ఎస్.కె విల్లాస్ వద్దకు తీసుకెళ్లారు. అక్కడ పూజల పేరుతో నమ్మించి, బాషా వద్ద ఉన్న రూ. 9 లక్షల నగదును చూశారు. సరిగ్గా అదే సమయంలో ముఖాలకు మాస్కులు ధరించిన మరో నలుగురు వ్యక్తులు వచ్చి బాషాను మారణాయుధాలతో బెదిరించారు. చంపేస్తామని బయభ్రాంతులకు గురిచేసి నగదు బ్యాగును లాక్కొని, బాధితులను విల్లాలో బంధించి నిందితులంతా పరారయ్యారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు రంగంలోకి దిగారు. ఫ్యూచర్ సిటీ కమిషనర్ కె. సుధీర్ బాబు, డిసిపి సి.హెచ్ శిరీష, ఎసిపి ఎస్. లక్ష్మీనారాయణ పర్యవేక్షణలో విచారణ ప్రారంభించారు. రూరల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు, దర్యాప్తు అధికారి సీతారాం నేతృత్వంలోని క్రైమ్ టీం సాంకేతిక ఆధారాల సహాయంతో నిందితులను గుర్తించింది. శనివారం నిందితులైన కనకవల్లి బ్రహ్మయ్య అలియాస్ అన్నారెడ్డి (మల్కాజిగిరి), తోడపునూరి మహేష్ అలియాస్ మధుసూదన్ రెడ్డి (కామారెడ్డి)లను పోలీసులు అరెస్ట్ చేశారు. వీరి వద్ద నుండి రూ. 6 లక్షల నగదు, ఒక స్కోడా కారు, రెండు ఖరీదైన సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. పరారీలో ఉన్న రవి గ్యాంగ్ కోసం పోలీసులు గాలిస్తున్నారు. చాకచక్యంగా కేసును ఛేదించిన క్రైమ్ డిఎస్పి శివారెడ్డి, ఎస్సై శ్రీకాంత్, హెడ్ కానిస్టేబుళ్లు రవీందర్, బాల్ రాజ్, పిసిలు మోహన్, కరుణాకర్, జాకీర్, రాజు, సంతోష్‌లను ఉన్నతాధికారులు అభినందించారు. వీరికి రివార్డులు అందజేయనున్నట్లు అధికారులు తెలిపారు.

# కేకే 5 గనిపై సింగరేణి కాంట్రాక్టు కార్మికుల 6 వరోజు భిక్షాటన

**మందమర్రి / మీడియా టుడే ఏప్రిల్ 11, 2026:**

సింగరేణి ప్రభావిత ప్రాంత యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పడం రాజకీయ నాయకుల హమీలేనా2 నెలలుగా 220 కుటుంబాలు ఉపాధి కొల్పోయి రోదిస్తుంటే పట్టించుకోని సింగరేణి అధికారులు, పాలకులు 6వ రోజు పోరాటంలో భాగంగా శనివారం సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు దూలం శ్రీనివాస్ ఆధ్వర్యంలో కెకె 5 గని మీద ప్రైవేటు సెక్యూరిటీ గార్డుల బిక్షటన చేశామని పేర్కొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.సింగరేణి వల్ల ప్రభావితం అయ్యే ప్రాంతాల్లోని నిరుద్యోగులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పడం రాజకీయ నాయకుల హమీలేనా అని సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం సిఐటియు ప్రశ్నిస్తుందని అన్నారు. ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల 6వ రోజు పోరాటంలో భాగంగా కెకె-5 గనిపై కార్మికుల సమక్షంలో బిక్షటన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు.సింగరేణి సంస్థ మనుగడ కోసం ఈ ప్రాంత ప్రజల విలువైన భూములను సైతం ఇచ్చి వారి ఉపాధిని కొల్పోయిన భూనిర్వస్థితులకు మేము అండగా ఉంటామని చెప్పి రాజకీయ నాయకుల హామీలాగా అవసరం తీరిన తరువాత ఉద్యోగాలు కల్పించమని గొప్పగా చెప్పిన యజమాన్యం ఇప్పుడు 220 మంది ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల ఉన్న ఉద్యోగాలను ఊడగొట్టి రోడ్డున పడేశారు. రేపటి రోజున మళ్లీ ఇదే ప్రజల వద్దకు ప్రజాభిప్రాయ సేకరణ కోసం రావాల్సి వస్తే మళ్లీ ఏమని హామి ఇవ్వగలరు. జీవనోపాధి కల్పించే భూములు తీసుకొని, ఈ చిన్న ఉపాధిని కూడా ఈ రోజు గుంజుకోవడం సరైనది కాదు. ఇప్పటికైనా ఏరియా



జిఎం మానవతదృక్పథంతో ఆలోచించి యథావిధిగా 123 పోస్టులతో కొత్త టెండర్ పిలిచి 220 కుటుంబాలకు బరోసా కల్పించాలన్నారు. అలాగే సింగరేణిలో గెలిచిన కార్మిక సంఘాలు ఏఐటియుసి ప్రాతినిథ్య సంఘమైన ఐ ఎన్ టి యు సి సంఘాలు ఇంత పెద్ద మొత్తంలో కాంట్రాక్టు కార్మికులు రోడ్డున పడితే కానీ సస్పందించకపోవడం కార్మిక వర్గాన్ని మోసం చేయడమే అవుతుంది అన్నారు. ఇప్పటికైనా ఈ పోరాటానికి మద్దతుగా కలిసి రావాలని ప్రైవేట్ సెక్యూరిటీ తరపున సింగరేణి కాంటాక్ట్ కార్మిక సంఘం విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు పాల్గొన్నారు.

# ప్రజల వద్దకే విద్యుత్ అధికారులు

**ప్రజా బాట కార్యక్రమం ద్వారా సమస్యల పరిష్కారం**

**ఎన్పీడీసీఎల్ రాజన్న సిరిసిల్ల సూపరింటెండింగ్ ఇంజనీర్ బి. బిక్షపతి**




**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాప్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 11**

ప్రజల వద్దకే విద్యుత్ అధికారులు వెళ్లి వారి విద్యుత్ సమస్యలను నేరుగా క్షేత్రస్థాయిలో అర్థం చేసుకుని తక్షణ పరిష్కారం అందించేందుకు ప్రజా బాట కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఎన్పీడీసీఎల్ రాజన్న సిరిసిల్ల సూపరింటెండింగ్ ఇంజనీర్ బి. బిక్షపతి తెలిపారు. శనివారం ఎల్లారెడ్డి పేట సెక్షన్ లోని దుమాల గ్రామంలో ప్రజాబాట కార్యక్రమంలో డివిజనల్ ఇంజనీర్ ఎన్ . అంజయ్యతో కలసి హాజరై రైతులతో నేరుగా మాట్లాడారు.ఈ సందర్భంగా ఎస్ఈ మాట్లాడుతూ గ్రామంలోని రైతుల సమస్యలను విన్నారు. ఫీల్డ్ స్థాయిలో ఎదురవుతున్న సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందికి సూచించారు . అలాగే రైతులకు యూనిఫైడ్ సర్వీస్ లైన్ ఛార్జీలు (ఖూాజ)గురించి ఇతర 17 జిల్లాల మాదిరిగానే సిరిసిల్లలో కూడా ఖూాజ విధానాన్ని అమలు చేస్తున్నామని , దీనివల్ల సర్వీస్ కనెక్షన్ ఛార్జీలు సరళతరం చేయబడ్డాయని చెప్పారు . గతంలో వినియోగదారులు చెల్లించే ?20,000 నుండి ?60,000 వరకు ఉన్న ( ూ=జ ) ఓ అర్ సి , ఛార్జీలను రద్దు చేశామని, వ్యవసాయ కనెక్షన్ల కోసం కేవలం కిలోవాట్‌కు ?1,000 మాత్రమే చెల్లించాలని కోరారు . ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామస్తులు తమ సమస్యలను నేరుగా అధికారులకు తెలియజేసుకునే అవకాశం కల్పించినందుకు ఆనందం వ్యక్తం చేశారు. అధికారులు ఇలాంటి కార్యక్రమాలు తరచూ నిర్వహించి ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని కోరారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమంలో పాల్గొన్న టి ఎస్ ఎమ్మార్పీఎస్ నాయకులు

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి**



ఖమ్మం జిల్లా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఎమ్మార్పీఎస్ టీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు లంక వెంకటేశ్వర్లు ఎల్ వి ఆర్ దళిత రత్న అవార్డు గ్రహీత పాల్గొని పూలమాలలు వేసిన జిల్లా సీనియర్ నాయకులు పొట్ట పెంజర వెంకటరత్నం జిల్లా సీనియర్ నాయకులు తగరం ఆదాము సీనియర్ నాయకులు కుక్కల రాములు మహిళా జిల్లా అధ్యక్షురాలు మేళ్లచెరువు నాగమణి మాదిగ తదితరులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.

## టి జి ఓ స్ ఆధ్వర్యంలోమహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**-టీజీవో అసోసియేషన్ ఖమ్మం.**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో బహుజనులకు ఆశాజ్యోతి, విద్యాప్రదాత, మహాత్మా జ్యోతిరావు పూలే 119 వ జయంతిని పురస్కరించుకొని ఈ రోజున టీజీవో భవనం నందు జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ నెంబర్ శ్రీ కొండపల్లి శేషు ప్రసాద్ ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికీ పూలమాల వేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి మాట్లాడుతూ, భారతదేశంలో మహిళలకు విద్య కావాలని కోరుచు అలాగే కుల నిర్మూలన కొరకు ఎన్నో ప్రయత్నాలు చేసి అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన గొప్ప సంఘ సంస్కర్త. మహారాష్ట్రకు చెందిన ఆయన, భార్య సావిత్రిబాయి పూలే కూడా కలిసి బాలికలకు కూడా విద్య ఉంటేనే వారు అన్ని రంగాలలో ముందుకు పోతారని, మహిళ కోసం మొదటి సారిగా పాఠశాలను స్థాపించి.'సత్యశోధక్ సమాజ్' ఏర్పాటు చేసి, కుల వివక్షకు వ్యతిరేకంగా, సమ సమాజం కోసం నిరంతరం శ్రమించారని వారి వారసత్వాన్ని ఉనికి పుచ్చుకొని వారి అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీజీవో కార్యవర్గ సభ్యులు హరీష్, మేకల గోపాలకృష్ణ, ఎన్ శ్రీనివాసరావు భాస్కర్ భగవాన్ నాయక్ తాజుద్దీన్, ఫణి కుమార్, అంతోటి తిరుపతిరావు, క్రిష్ణ కిరీటి, తదితరులు హాజరై పూలే చిత్రపటానికి పూలమాల వేయడం జరిగింది.

## విద్యార్థి కుటుంబాన్ని పరామర్శించిన డిఈవో

**రాయికల్-మీడియా టుడే-ఏప్రిల్ 11:**



రాయికల్ మండలం మైతాపూర్ లో మృతి చెందిన పదో తరగతి విద్యార్థి కుటుం బాన్ని జిల్లా విద్యాధికారి రాము శనివారం పరామర్శించారు. భాదిత కుటుంబానికి న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. అంతకుముందు ఉన్నత పాఠశాలకు వెళ్లి విద్యార్థి మృతి పై విచారణ నిర్వహించారు. పదో తరగతి విద్యార్థులతో మాట్లాడి వివరాలు తెలుకున్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల నుంచి అభిప్రాయాలు సేకరించారు. వీరి వెంట మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు, నాయకులు తలారి రాజేష్, దొంగ ప్రణయ్, ఉపాధ్యాయ సంఘ నాయకులు బన్న తదితరులున్నారు.

**వినతి పత్రం అందజేత...**

పాఠశాలలోని ఉపాధ్యాయులు మండల విద్యాధికారి రాఘవులుకు వినతి పత్రం అందజేశారు. మంచిగా పని చేసిన ప్రధానోపాధ్యాయునిపై ఆరోపణలు చేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఇలాంటి పరిస్థితిలలో ఈ పాఠశాలలో పని చేయడం ఇబ్బందిగా మారినందున మాకు డిప్యూటీటేషనుపై వేరే పాఠశాలకు పంపించాలని కోరారు. ఈ విషయాన్ని జిల్లా విద్యాధికారి కి నివేదించాలని కోరారు. పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల కౌన్సిలింగ్‌పై అపార్థాలు వద్దు

**రాయికల్-మీడియా టుడే-ఏప్రిల్ 11:**

రాయికల్ మండలం మైతాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదోతరగతి చదువుతున్న డి.అక్షయ్ ఆత్మహత్య ఘటన తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని టీఎస్‌జిహెచ్‌ఎంఏ జగిత్యాల జిల్లా ప్రతినిధులు తెలిపారు. శనివారం అక్షయ్ కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు బాధ్యతతో పనిచేస్తారని తెలిపారు. విద్యార్థుల క్రమశిక్షణ, మంచి ప్రవర్తన కోసం ఇచ్చే సూచనలు, కౌన్సిలింగ్‌ను తల్లిదండ్రులు తప్పుగా అర్థం చేసుకోవద్దని కోరారు. విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగి, చదువుపై దృష్టి సారించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ గెజిటెడ్ హెడ్మాస్టర్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు గంగా నర్సయ్య, ప్రధాన కార్యదర్శి మానుపాటి బన్న, హెచ్ఎంలు భోగ రమేష్, ఉపాధ్యాయులు గుర్రం శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103

